పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల నోప్పులకు మనమూలికలతో వైద్యరేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :86 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | బుధవారం 05 ఆగస్టు 2026 | పేజీలు :12 | వేల రూ5 /-

సెప్టెంబర్ 1 నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు

టీ-ఫైబర్ ఇంటర్నెట్

మంత్రి శ్రీధర్ బాబు..

హైదరాబాద్: తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

మండలి ఎన్నికల సంగ్రామం షురూ..

హైదరాబాద్, ఆగస్టు 4:తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి పెరుగుతోంది. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ , భారతీయ జనతా పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఢిల్లీ వేదికగా నిర్వహించిన సమావేశంలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రతి స్థానానికి ముగ్గురు బలమైన అభ్యర్థులతో కూడిన ప్యానెల్ జాబితాను తయారు చేసి సమర్పించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులను ఆదేశించింది.వరంగల్ -- ఖమ్మం -- నల్గొండ పట్టభద్రుల స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తీన్మార్ మల్లన్న , మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -హైదరాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి బిఆర్ఎస్ ప్రతినిధిగా

ఎన్నికైన సురభి వాణీదేవిల పదవీకాలం 29 మార్చి 2027లి నాటితో ముగియనుంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో ఖాళీ అయిన వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానానికి 2024 జూన్ ఉపఎన్నికలో నెగ్గిన తీన్మార్ - మిగతా3లో

లోక్‌సభలో కొనసాగిన విపక్షాల ఆందోళన..

రెండు బిల్లులకు ఆమోదం

ఇంటర్నెట్ డెస్క్: నీట్ పేపర్ లీకేజీ అంశం, రామాలయ విరాళాల చోరీ ఘటనలు లోక్‌సభను ఇవాళ కూడా స్తంభింపజేశాయి. సభ సజావుగా సాగనివ్వాలని స్పీకర్ ఓం బిర్లా విపక్ష సభ్యులను కోరగా.. వారు ఏమాత్రం - మిగతా3లో

విదేశాలకు పారిపోయిన నేరస్థులపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం

ఢిల్లీ, ఆగస్టు 4: విదేశాలకు పారిపోయిన నేరస్థులపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. 2019 నుంచి 2026 మధ్య కాలంలో 36 దేశాల నుంచి మొత్తం 274 మంది పరారీలో ఉన్న నేరస్థులను స్వదేశానికి రప్పించినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. వీరిలో ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, ఆర్థిక, మత్తుపదార్థాల(నార్కోటిక్స్) నేరస్థులతో పాటు హత్య, అత్యాచారం, పోక్సో(చట్టం కింద కేసులు నమోదైన నిందితులు ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో సమగ్రమైన, సాంకేతికతతో కూడిన నిఘా వ్యవస్థ ద్వారా ఈ విజయాన్ని సాధించినట్లు హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఏటీసీల తో ఉపాధి అవకాశాలు మెరుగు

యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం

విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం

మంత్రి వివేక్ వెంకటస్వామి

రుద్రంగిలో రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రానికి భూమి పూజ

రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన

హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణా శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె

రాజన్న సిరిసిల్ల: అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి

కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ - మిగతా3లో

మత్స్యకారుల సంక్షేమానికి పూర్తి ప్రాధాన్యం

మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్, ఆగస్టు 4: మత్స్యకారుల సంక్షేమంపై మంత్రి వాకిటి శ్రీహరి కీలక సమావేశం నిర్వహించారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లతో చర్చలు జరిపారు. 26 వేల చెరువులు, 100 రిజర్వాయర్లలో చేపల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నారు. మత్స్యకారులకు ఇన్సూరెన్స్, మోపెడ్‌లు, రిటైల్ షాపుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ప్రతి మూడు నెలలకు మత్స్యకార సంఘాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం, ఉచిత చేప పిల్లల

పంపిణీ పథకం కొనసాగింపుపై సమావేశంలో చర్చించారు. పెండింగ్ బకాయిల విడుదలకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మధ్యాహ్న భోజనంలో చేపలను చేర్చే ప్రతిపాదన పరిశీలనలో - మిగతా3లో

కల్వకుంట్ల ఫ్యామిలిలో

రచ్చ...

హైదరాబాద్, ఆగస్టు 4:కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా దేశమంతటికీ పరిచయం. తెలంగాణ రాష్ట్రం సాధనలో ముందు నడిచిన నేతగా రాష్ట్రంలో ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉంది. రాష్ట్రం సాధించాక పదేళ్లు ఆయన సీఎంగా పనిచేశారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో బీఆర్ఎస్‌లో ముసలం మొదలంది. చివరకు కేసీఆర్ కుటుంబంలోనూ చిచ్చు రేగింది. కూతురు కవిత సొంత పార్టీపైనే విమర్శలు చేయడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో కవిత ఇటీవలే టీఆర్ఎస్ పార్టీ ప్రకటించి రాజకీయాలు చేస్తోంది. ఈ క్రమంలో పార్టీని వీడిన తర్వాత కవితపై ఆమె సోదరుడు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమె వేరే మార్గం ఎంచుకున్నారని, పార్టీలో ఇచ్చిన అవకాశాలపై కృతజ్ఞత లేదని వ్యక్తం చేశాడు.కవిత గతంలో బీఆర్ఎస్‌లో ఎంపీ, ఎమ్మెల్సీగా పనిచేశారు. రాష్ట్ర ఉద్యమం, పార్టీ పెరుగుదలలో కుటుంబం కీలక పాత్ర పోషించింది. అయితే ఇటీవల కాలంలో ఆమె పార్టీ నుంచి వేరుపడి స్వతంత్ర మార్గం అనుసరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పార్టీ నాయకత్వం, నిర్ణయాలపై విమర్శలు చేశారు. దీనికి ప్రతిస్పందనగా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.కవితకు పార్టీలో తగిన అవకాశాలు కల్పించినట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాష్ట్రం కోసం జీవితం అంకితం చేశారని గుర్తు చేస్తూ, అలాంటి వ్యక్తిపై విమర్శల దాడి చేయడం ప్రత్యర్థులకు భిన్నంగా లేదని అభిప్రాయపడ్డారు. అవకాశాలు ఇచ్చినా కృతజ్ఞత - మిగతా3లో

వరిసాగుకే మొగ్గు...

నిజామాబాద్, ఆగస్టు 4: ఎల్ నినో ప్రభావం ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో తీవ్రమవుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ రైతులు మాత్రం వెనక్కి తగ్గకుండా వరి సాగు వైపే భారీగా మొగ్గు చూపుతున్నారు. గత వారం జూలై 22 నాటికి రాష్ట్రవ్యాప్తంగా పదకొండు లక్షల రెండు వేల ఎకరాల్లో మాత్రమే ఉన్న వరి సాగు కేవలం ఒక్క వారంలోనే అనూహ్యంగా ఇరవై లక్షల నలభై ఆరు వేల ఎకరాలకు విపరీతంగా పెరిగిపోయింది. ప్రత్యామ్నాయ పంటలను వేయాలని ప్రభుత్వ అధికారులు పదే పదే సూచించినప్పటికీ కందులు పెసలు మినుములు సోయాబీన్ తో పాటు - మిగతా3లో

మెటాపై కేసు నమోదు చేసిన ఆ డీసీపీని...

రేవంత్‌రెడ్డి బదిలీ చేశారు

కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 4 ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు.

సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి..

గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత - మిగతా3లో

సంపాదకీయం

2 లక్షల కోట్ల దాటేస్తున్న జీఎస్టీ

దేశంలో వస్తు సేవల పన్ను సూళ్లు ఇటీవల రూ. 2 లక్షల కోట్ల మైలురాయిని దాటింది. సాధారణంగా జీఎస్టీ రేట్ల ల్యాండ్‌స్కేప్‌లో సంస్కరణలు , రేట్ల సర్దుబాట్లు చేసిన తర్వాత స్వల్పకాలంలో పన్ను ఆదాయం తగ్గుతుందనే అంచనాలు ఉండేవి. అయితే, అనుకున్నదానికి భిన్నంగా రాబడి ప్రతి నెలా పెరుగుతూ వస్తోంది. కేంద్ర ప్రభుత్వం దీనిని పన్ను వ్యవస్థలో పారదర్శకత, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నిదర్శనంగా చూపుతున్నప్పటికీ.. నాణేనికి మరోవైపు ఉన్న పన్ను రాబడి స్వభావాన్ని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.ఆర్థిక సూత్రాల ప్రకారం, జీఎస్టీ అనేది అడ్ వలోరమ్ పన్ను. అంటే, ఇది ఒక వస్తువు లేదా సేవ తుది విక్రయ ధరపై శాతంగా లెక్కిస్తారు. అంటే ఓ వస్తువు ధర వంద రుపాయలు అయితే దానిపై ట్యాక్స్ 18 శాతం అయితే .. పద్దెనిమిది రూపాయల ట్యాక్స్ కట్టాలి. మార్కెట్‌లో వస్తువుల ధరలు పెరిగినప్పుడు పన్ను శాతం మారకపోయినప్పటికీ, ప్రభుత్వానికి వచే పన్ను మొత్తం ఆటోమేటిక్‌గా పెరుగుతుంది. ఉదాహరణకు, రూ. 100 విలువైన వస్తువుపై 18% జీఎస్టీ పడితే ప్రభుత్వానికి రూ. 18 వస్తుంది. కానీ ద్రవ్యోల్బణం వల్ల అదే వస్తువు ధర రూ. 150కి పెరిగితే, అదే 18% చొప్పున ప్రభుత్వానికి రూ. 27 పన్ను సమకూరుతుంది. అంటే వ్యాపారం లేదా వస్తువుల వినియోగ పరిమాణం పెరగకపోయినా, కేవలం ధరల పెరుగుదల వల్ల కూడా పన్ను వసూళ్లు గణనీయంగా పెరుగుతాయి.ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన సంరక్షణాత్మక వాణిజ్య విధానాలు, సుంకాల యుద్ధాలు, గ్లోబల్ సప్లై చైన్ సమస్యల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చమురు, సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీని ప్రభావం భారతీయ మార్కెట్‌పై కూడా పడి నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్స్, ముడిసరుకుల ధరలు పెరగడానికి దారితీసింది. ఆసియా, ఐరోపా మార్కెట్లలో రేగన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు వ్యాపార వ్యయాన్ని పెంచడంతో.. ఆ భారం అంతిమంగా వినియోగదారుడిపై పడింది. ధరలు పెరగడం వల్ల ప్రజల జేబుల నుంచి ఎక్కువ సొమ్ము పన్నుల రూపంలో ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది.కేవలం రూ. 2 లక్షల కోట్ల జీఎస్టీ రికార్డు కలెక్షన్లను మాత్రమే చూసి దేశంలో ప్రగతి ఉప్పొంగిపోతోందని తీర్మానించడం సమగ్రమైన విశ్లేషణ కాదు. ఈ రాబడిలో ఎంత భాగం నిజమైన ఆర్థిక వృద్ధి ద్వారా వచ్చింది, ఎంత భాగం ద్రవ్యోల్బణం వల్ల పెరిగిందో వేరు చేసి చూడాలి. ఒకవైపు ధరల భారంతో సామాన్య ప్రజల కొనుగోలు శక్తిపై ప్రభావం పడుతుంటే, మరోవైపు అదే ధరల పెరుగుదల ప్రభుత్వానికి రికార్డు రాబడిని తెచ్చిపెడుతోంది. జూలై నెలకు సంబంధించి రీఫండ్‌లు కూడా 13.1 శాతం పెరిగి, రూ.29,968 కోట్లకు చేరాయి. విదేశీ దిగుమతుల ద్వారా జీఎస్టీ రెవెన్యూ 28.8 శాతం పెరిగింది. వరుసగా జీఎస్టీ వసూళ్లు పెరుగుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సంకేతం అని నిపుణులు అంటున్నారు. జీఎస్టీ వసూళ్లలో హరియాణా అత్యధిక వృద్ధి సాధించింది. అదే సమయంలో గుజరాత్ రెండో స్థానంలో, తెలంగాణ కూడా భారీ వృద్ధి (19 శాతం) నమోదు చేసింది. మరోవైపు ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై ఆర్బీఐ అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్ అమలు చేయనున్నట్లు చెప్పింది.దీనిప్రకారం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (కమర్షియల్ బ్యాంక్స్–ఇంటరెస్ట్ రేట్ ఆన్ డిపాజిట్స్) సెకండ్ అమెండ్‌మెంట్ డైరెక్షన్స్, 2026 ప్రకారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏదైనా ఒక రోజున కస్టమర్లు డిపాజిట్ చేసే మొత్తాలకు, ఒక అమౌంట్‌కు అన్ని బ్రాంచులలో ఒకే వడ్డీ రేటు చెల్లించాలని ఆదేశించింది. బల్క్ డిపాజిట్లతోపాటు అన్ని రకాల డిపాజిట్లపై వేర్వేరు బ్రాంచుల్లో అయినా సరే ఒక అమౌంట్‌కు, ఒకే రకమైన వడ్డీ చెల్లించాలని, ఈ విషయంలో వివక్ష ఉండకూడదని కూడా ఆర్బీఐ ఆదేశించిందిపన్ను సంస్కరణలతో పాటు పన్ను నిఘా పెరగడం సానుకూలాంశమే అయినప్పటికీ, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల వల్ల పెరుగుతున్న పన్ను భారం నుంచి సామాన్యుడికి ఉపశమనం కలిగించే చర్యలపై దృష్టి సారించడమే నిజమైన ఆర్థిక నిర్వహణ అవుతుంది

సన్న వరిపై పక్కా లెక్క...

విత్తన కొనుగోలు నుంచే ఆన్‌లైన్‌లో నమోదు

డీలర్లకు ఆదేశాలు జారీ

నమోదు కాని రైతులకు బోనస్ లేనట్లే

వరంగల్: సన్నరకం వరిపై లెక్కలు ప్రారంభమయ్యాయి. సన్నాలకు ఇచ్చే బోనస్ దుర్వినియోగం కాకుండా, దళారుల చేతుల్లోకి వెళ్లకుండా ఉండేందుకు 2026 వానాకాలం సీజన్ నుంచి ప్రత్యేక విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. సన్నరకం సాగు చేస్తున్న రైతులు విత్తనాల కొ నుగోలు నుంచే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖాధికారులకు ఆ దేశాలు జారీ చేసింది. జిల్లాలో ఎన్ని ఎకరాల్లో సన్నరకం వరి సాగువుతున్నది స్పష్టంగా నిర్ధారించేందుకు విత్త నాల కొనుగోలు నుంచే లెక్కల వివరాలను ఎప్పటి కప్పుడు డీలర్లు ఆన్లై న్లో నమోదు చేయాలని ఆదేశించింది. వ్యవసాయ విస్తరణాధి కారుల వద్ద ఉన్న లెక్కలతో ఇవి సరిపోలాలని, ఏ మాత్రం తేడా ఉండరాదని పేర్కొంది. డీలర్ల వద్ద కాకుండా సొంతంగా విత్త నాలు దాచుకుని సాగుచేసే రైతులు తమ పరిధిలోని ఏఈవో ద్వారా యా ప్‌లో నమోదు చేసుకునే వెసులు బా టును కూడా కల్పించింది. ఈ మేరకు మార్గదర్శకాలను జారీ చేసింది. 2026 వానాకాలం సీజన్‌లో నిర్దేశిత ఏడు రకాల సన్నవరి పంటలకే ప్రభుత్వం బోనస్ చెల్లించనుంది.

ఎక్కడ కొన్నా..

రైతులు రాష్ట్రంలో ఎక్కడ విత్తనాలు కొనుగో లు చేసినా ఆ

వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి పంపిస్తారు. దీంతో సన్నరకం సాగు వివరాలు పక్కాగా తెలియనున్నాయి. దుకాణాదారులు ఈ ప్రక్రియను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అనేది మండలస్థాయి వ్యవసాయాధికారులు పర్యవేక్షణ చేస్తారు. ఇప్పటికే కొనుగోలు చేసిన వరి విత్తనాల రకాలను సైతం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను ఏఈవోలు పంటల నమోదులో సరిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఆన్?లైన్?లో విత్తన కొనుగోలు నమోదు చేయని రైతులకు బోనస్ రాదని అధికారులు చెబుతున్నారు.

ఆన్‌లైన్‌లో నమోదుకు ప్రభుత్వం ప్రత్యేకంగా **httttp://seedsgrower p.com/seedssales/login.php** వైబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. డీలర్లు సులభంగా లాగిన్ కావడానికి వీలుగా క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని కూడా కల్పించింది. డీలర్లు ఈ సైట్లో సన్నరకం వరి రకాల అమ్మకాల ఆప్షన్‌ను ఎంచుకొని కొనుగోలు చేసిన రైతు పేరు, తండ్రి పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ వంటి ప్రాథమిక వివరాలతో పాటు విత్తనరకం, కంపెనీ పేరు, లాబ్ నెంబర్, సీడ్ ప్యాకెట్, సైజ్, కొనుగోలు చేసిన తేదీని ఖచ్చితంగా నమోదు చేయాలి. డిజిటల్ నమోదు ప్రక్రియ కేవలం 2026 వానాకాలం సీజన్లో విక్రయించే విత్త నాలకు మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వం విధించిన గడువు లోపలే డీలర్లు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని వ్యవసాయ కమిషనరేట్ స్పష్టం చేసింది.

ఏడు సన్న రకాలు

తెలంగాణ సోన (15048) పంట కాలం 120నుంచి 125 రోజులు. సాం బమసూరి (బీపీటీ5204) పంట కాలం 145 నుంచి 150 రోజులు. కేఎన్ఎం(1638) పంట కాలం 125 నుంచి 130 రోజులు. హెచ్ఎంటీ సోన పంట కాలం 135 నుంచి 145 రోజులు. జై శ్రీరాం పంట కాలం 125 నుంచి 135 రోజులు. డబ్ల్యూజీ ఎల్ 44 పంట కాలం 130 నుంచి 145రోజులు. కెఎన్ఎం(7715) పంటకాలం 125నుంచి 130 రోజులు.

సింగరేణిని కాపాడందుకు కేంద్రం పార్లమెంట్ లో బిల్లు చెయాలి

ఆర్టీసీని ఎన్నికలు జరిగిన వెంటనే ఆర్టీసీని విలీనం చేయాలి:సిపిఐ

హైదరాబాద్:మణుగూరు ఓపెన్ కాస్ట్ –2 సింగరేణి కి దక్కడం మంచి పరిణామం. మణుగూరును కాపాడినందుకి సీఎం, డీసీఎం ధన్యవాదములని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి డీప్ బ్లాక్ ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. సింగరేణి ప్రైవేటికరణ అడ్డుకట్ట వేయడానికి సీఎంకు వినతి లెటర్ ఇచ్చి – సీఎంను కలిసి మాట్లాడారు. సింగరేణి నష్టాలను చూపించి ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చేందుకు కుట్రలు ఇంకా జరుగుతున్నాయి. సింగరేణి అభివృద్ధి చేస్తా అని కేసీఆర్ వైఫల్యం అయ్యారు – ఇప్పుడు కేసీఆర్ లెక్క కాకుండా సింగరేణిని అభివృద్ధి చేయాలని అన్నారు.సింగరేణిని కాపాడందుకు కేంద్రం పార్లమెంట్ లో బిల్లు చెయాలి. సింగరేణి పై దూరదృష్టి లేకపోతే తెలంగాణలు నష్టం జరుగుతుంది. సింగరేణి పై బ్లూ ప్రింట్ తయారు చేయాలి కోరుతున్నా. సింగరేణికి ప్రభుత్వం 56వేల కోట్లు అప్పు ఉంది... ప్రభుత్వం ఆ నిదులను విడుదల చేయాలి. సింగరేణిని కాపాడెందుకు మేము ఉద్యమం చెస్తాం – ప్రభుత్వం ఈగోకు పోకుండా సమ్మె పై ప్రభుత్వం చర్చలు సఫలం చేయాలి.శ్రాణావపల్లి, సత్తుపల్లి, ఇల్లందు కోయిగూడెం, సత్తుపల్లి – కోయిగూడెం –2, గుండాల, పెనుబల్లి, గారిమెల్ల పాలెం మైన్ చేయాలి. ఆర్టీసీని ఎన్నికలు జరిగిన వెంటనే ఆర్టీసీని విలీనం చేయాలి.. లేదంటే పోరాటం చెస్తామని అన్నారు.కాళేశ్వరం బ్యారేజిలపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలి. పాలన చేసే వాళ్లంతా మేమే మేధావులం అనుకుంటారు.రాజకీయాల కోసం సంబంధం లేకుండా కామెంట్స్ చేస్తారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి, ఫ్యూచర్ సిటీ పై సీఎం పడ్డారు. ఎప్పుడో జరిగే ఫ్యూచర్ సిటిని పక్కన పెట్టి – ప్రజలు – కార్మికుల సమస్యలను తీర్చాలి. అన్ని శాఖల ఫీజుల బకాయిలు – నిదుల బకాయిలు విడుదల చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టను స్టెప్పిన్ టైప్ అదుబాటులో పెట్టుకోవాలి. బీజేపీ కి మొన్న జెన్ – జి, నిన్న బీహార్ ప్రశాంత్ కిషోర్ విజయం పెద్ద దెబ్బ. బీహాన్ లో ప్రశాంత్ కిషోర్ గెలుపు – రాజకీయాల్లో గొప్ప మలుపు. వర్షాకాల సమావేశాలు కనీసం జరపాలని కోరుతున్నానని అన్నారు.

డ్వాక్రా మహిళలకు భారీ ఊరట..

రుణాలపై కీలక ఛార్జీలు రద్దు చేసిన ఏపీ గ్రామీణ బ్యాంకు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో డ్వాక్రా రుణాలపై కీలక నిర్ణయం

ఏపీ గ్రామీణ బ్యాంకులో పలు సేవా ఛార్జీలను పూర్తిగా రద్దు

30 లక్షల మంది మహిళలకు ఏటా రూ. 500 కోట్ల లబ్ధి అంచనా

రూ. 5 లక్షలు దాటిన రుణాలపై వడ్డీ రేటును 13% నుంచి 12%కి తగ్గింపు

ఇతర బ్యాంకులు కూడా ఇదే బాటలో నడవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డ్వాక్రా సంఘాలు తీసుకునే రుణాలపై పలు రకాల సేవా ఛార్జీలను రద్దు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల బ్యాంకు పరిధిలోని సుమారు 30 లక్షల మంది మహిళలకు ఏటా రూ. 500 కోట్ల మేర ఆర్థిక లబ్ధి చేకూరుతుందని అంచనా. జులై 1 నుంచి తీసుకున్న రుణాలకు ఈ రద్దు వర్తిస్తుంది. గతంలో డ్వాక్రా సంఘాల రుణాలపై బ్యాంకులు రకరకాల పేర్లతో ఛార్జీలు వసూలు చేసేవి. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), యూనియన్ బ్యాంకులు ప్రాసెసింగ్, తనిఖీ ఫీజులను నిలిపివేయగా, తాజాగా వాటి సరసన ఏపీ గ్రామీణ బ్యాంకు చేరింది. ఈ నిర్ణయంతో ప్రాసెసింగ్ ఫీజు, ఇన్‌స్పెక్షన్ ఫీజు, డాక్యుమెంటేషన్ ఛార్జీలు, లెడ్జర్ ఫోలియో ఛార్జీలు, పాస్‌బుక్ అప్‌డేట్ ఫీజులు, ఎస్‌హెచ్‌జీ స్టేట్‌మెంట్ ప్రింటింగ్, నగదు నిర్వహణ ఛార్జీలు వంటివి పూర్తిగా రద్దయ్యాయి. దీంతో పాటు రూ. 5 లక్షలు దాటిన రుణాలపై వడ్డీ రేటును 13 శాతం నుంచి 12 శాతానికి తగ్గించింది. గతంలో రుణ మొత్తంతో సంబంధం లేకుండా 0.5 శాతం ప్రాసెసింగ్ ఫీజు ఉండేది. ఉదాహరణకు, రూ. 20 లక్షల రుణం తీసుకున్న బృందానికి ప్రాసెసింగ్ ఫీజు రద్దుతోనే ఏటా రూ. 10,000 ఆదా అవుతుంది. వడ్డీ రేటు తగ్గింపుతో మరో రూ. 15,000 వరకు ప్రయోజనం కలుగుతుంది. ప్రతి మూడు నెలలకోసారి విధించే తనిఖీ ఫీజులు, ఇతర ఛార్జీల రూపంలో గతంలో ఏటా రూ. 10,000 వరకు భారం పడేది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 11 లక్షల డ్వాక్రా సంఘాలలో 1.10 కోట్ల మంది సభ్యులు ఉండగా, ఒక్క ఏపీ గ్రామీణ బ్యాంకు పరిధిలోనే సుమారు 3 లక్షల సంఘాలు, 30 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు తీసుకున్న తాజా నిర్ణయం లక్షలాది కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుంది.

ఇతర బ్యాంకులూ అనుసరించాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఏపీ గ్రామీణ బ్యాంకు నిర్ణయాన్ని సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్వాగతించారు. "డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలపై వేస్తున్న సేవా ఛార్జీలను ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకులు నిలిపేస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఇతర బ్యాంకులు కూడా ఇదే తరహాలో రద్దు చేసి మహిళా సాధికారతకు తమ వంతు సహకారం అందించాలి. మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడంలో భాగంగా వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకే సీఎం చంద్రబాబు బ్యాంకులను సంప్రదిస్తూ సేవా ఛార్జీలను మాఫీ చేయిస్తున్నారు" అని ఆయన తెలిపారు. గతంలో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలోనూ డ్వాక్రా రుణాలపై సుమారు 15 రకాల ఛార్జీలు విధిస్తున్నారని, వాటిని తగ్గించాలని సీఎం బ్యాంకులను కోరిన విషయం తెలిసిందే.

హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై దాడులు

25 టన్నులకు పైగా సరుకు స్వాధీనం

13 మసాలా తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేశామన్న సజ్జనార్

ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు ఉపయోగిస్తున్నారని వెల్లడి

కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

భాగ్యనగరంలో కల్తీ మసాలా తయారీ కేంద్రాలే లక్ష్యంగా **H-FAST (Hyderabad Food Adulteration Surveillance Team)** బృందాలు మెరుపు దాడులు నిర్వహించినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ సోదాల్లో 25 టన్నులకు పైగా కల్తీ మసాలాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో ఇప్పటివరకు మూడు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. తనిఖీల్లో వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు వంటి నిత్యం వాడే మసాలా దినుసుల్లో తీవ్రస్థాయిలో కల్తీ జరుగుతున్నట్లు గుర్తించామని సజ్జనార్ తెలిపారు. ఆకర్షణీయమైన మెరుపు, రంగు కోసం ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు, టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్‌ను వినియోగిస్తున్నారని వివరించారు. దాడుల సందర్భంగా సుమారు 89 టన్నుల ముడి పదార్థాలను సీజ్ చేసి, నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించామని తెలిపారు. కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి రసాయనాలతో కూడిన కల్తీ మసాలాలు తీసుకోవడం వల్ల క్యాన్సర్, కాలేయం, మూత్రపిండాల వ్యాధులు, తీవ్రమైన అలర్జీలు, జీర్ణక్రియ సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. ఎ–ఖీలా బృందం ఏర్పడిన 140 రోజుల్లోనే 659 ప్రాంతాల్లో సోదాలు చేసి, 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, మొత్తం 246 టన్నుల కల్తీ ఆహారాన్ని సీజ్ చేశామని వెల్లడించారు. నగరంలో కల్తీ ఆహారంపై ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

ఓఆర్ఆర్ చుట్టూ రియల్...

హైదరాబాద్, ఆగస్టు 4: హైదరాబాద్ మహానగరం నలువైపులా శరవేగంగా విస్తరిస్తుండటంతో స్థిరాస్థి రంగం సరికొత్త పుంతలు తొక్కుతోంది. ఔటర్ రింగ్ రోడ్ ను దాటి ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్ దిశగా నగరం అడుగులు వేస్తుండటంతో, ఓఆర్ఆర్ , ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న శాటిలైట్ ప్రాంతాలు ప్రాపర్టీ పెట్టుబడులకు హాట్‌స్పాట్‌లుగా మారుతున్నాయి. ముఖ్యంగా షాద్‌నగర్, భువనగిరి, సంగారెడ్డితో పాటు తూర్పు హైదరాబాద్‌లోని ఘట్‌కేసర్, ఉప్పల్-వరంగల్ నేషనల్ హైవే కారిడార్ల పరిసరాల్లో నూతన రియల్ ఎస్టేట్ వెంచర్లు, నవీణూ, ణుబూ ఆమోదం పొందిన ఓపెన్ ప్లాట్లకు డిమాండ్ ఒక్కసారిగా పుంజుకుంది. భవిష్యత్తు రవాణా అవసరాలను తీర్చేందుకు ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మాణం కానుండటం, పారిశ్రామిక ప్రాజెక్టుల విస్తరణ, డిజిటల్, డేటా సెంటర్ల రాక వంటి కీలక అంశాలు ఈ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా నిలుస్తున్నాయి. వ్యాపారవేత్తలు, మధ్యతరగతి ఉద్యోగులు తక్కువ ధరలోనే లభించే ఓపెన్ ప్లాట్లలో

దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఓఆర్ఆర్ దాటి కొన్ని నిమిషాల ప్రయాణ వ్యవధిలోనే ప్రధాన నగరానికి చేరుకునేలా మెరుగైన ఫోర్-లేన్, సిక్స్-లేన్ రహదారుల అనుసంధానం ఏర్పడటం వీరికి అదనపు ప్రయోజనంగా మారింది. దక్షిణాన షాద్‌నగర్-జడ్చర్ల బెల్ట్ బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉండటంతో పాటు సమీపంలోని ఇండస్ట్రియల్ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌ల కారణంగా ప్లాట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పశ్చిమాన సంగారెడ్డి-ముంబై జాతీయ రహదారి పరిసరాలు కండి, ఐఐటీ హైదరాబాద్, పారిశ్రామిక జోన్లతో అనుసంధానమై ఉండటంతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అలాగే తూర్పున భువనగిరి-ఘట్‌కేసర్ కారిడార్ ఎమ్స్ , మెట్రో విస్తరణ వార్తలతో మధ్యతరగతి గృహ కొనుగోలుదారులకు ప్రధాన కేంద్రంగా మారింది. మహానగరం అంచుల్లో కేవలం ప్లాట్లు మాత్రమే కాకుండా, గేటెడ్ కమ్యూనిటీలు, విల్లా ప్రాజెక్టులు, శాటిలైట్ టౌన్‌షిప్‌ల నిర్మాణాలు కూడా వేగవంతమవుతున్నాయి. దీంతో రాబోయే 5 నుండి 10 ఏళ్ల కాలంలో ఆర్ఆర్ఆర్ సరిహద్దుల ప్రాంతాలు హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో కీలకమైన ఆర్థిక, నివాస హబ్‌లుగా రూపాంతరం చెందుతాయని, ముందస్తుగా ఇక్కడ చేసే పెట్టుబడులు ఆస్తిపరులకు మంచి రాబడులను అందిస్తాయని అంచనా వేస్తున్నారు.

హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారు...

టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్

ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, టీపీసీసీ చీఫ్ ఆరోపణలపై హరీశ్ రావు, బీఆర్ఎస్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందో వేచి చూడాలి.

జనసేనలోకి ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన ఏవీ రంగనాథ్.. పవన్ భూవివాదంపై వివరణ

రాజకీయాల్లోకి వస్తాననే ప్రచారంలో నిజం లేదన్న ఏవీ రంగనాథ్

పవన్ కల్యాణ్ చెరువు భూమిని ఆక్రమించలేదని స్పష్టీకరణ

చిరంజీవి కుటుంబంతో 20 ఏళ్లుగా పరిచయం ఉందని వెల్లడి

ఆయనను హైడ్రా కమిషనర్‌గా తొలగించాలని హైకోర్టు ఆదేశాలు

హైకోర్టు తీర్పుపై న్యాయపోరాటానికి సిద్ధమైన తెలంగాణ సర్కార్

తాను రాజకీయాల్లోకి వస్తున్నానంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫుల్‌స్టాప్ పెట్టారు. తన ఉద్యోగాన్ని ప్రశాంతంగా చేసుకోనివ్వాలని కోరుతూ, జనసేన పార్టీలో చేరతాననే వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఇటీవల 'రా టాక్స్ విత్ వీకే' అనే యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు కీలక విషయాలపై స్పష్టత ఇచ్చారు. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన కోడి చెరువు భూ వివాదం, తనపై వెలువడిన కోర్టు ధిక్కరణ ఆరోపణలపైనా ఆయన వివరణ ఇచ్చారు. "నాకు మెగాస్టార్ చిరంజీవి గారి కుటుంబంతో గత 20 ఏళ్లుగా మంచి పరిచయం ఉంది. పవన్ కల్యాణ్ గారితో కూడా సాన్నిహిత్యం ఉంది. అంతమాత్రానికే నేను ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యేగానో, ఎంపీగానో పోటీ చేస్తానని ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ జనసేన ఇన్‌చార్జ్‌గానూ నన్నే నియమిస్తారని సోషల్ మీడియాలో రాస్తున్నారు. దయచేసి నా ఉద్యోగం నన్ను చేసుకోనివ్వండి. రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనే నాకు లేదు" అని రంగనాథ్ స్పష్టం చేశారు.

పవన్ భూమి వివాదంపై వివరణ

గండిపేట సమీపంలోని జన్వాడలో ఉన్న పవన్ కల్యాణ్ భూమిపై చెలరేగిన వివాదంపై రంగనాథ్ సాంకేతిక అంశాలను వివరించారు. కోడికుంట చెరువు వద్ద ఉన్న ఈ భూమి విషయంలో వాస్తవాలను ఆయన వెల్లడించారు. "పవన్ కల్యాణ్ 2014లో నలుగురు రైతుల నుంచి సుమారు 10 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేశారు. ఆ తర్వాత 2015-16లో చెరువుకు ప్రిలిమినరీ నోటిఫికేషన్, 2023లో ఫైనల్ నోటిఫికేషన్ జారీ అయింది. చాలా మంది కబ్జాదారులు చెరువులను మట్టితో పూడ్చి నిర్మాణాలు చేపడతారు. కానీ, ఈ భూమి విషయంలో అలా జరగలేదు. భూమి సహజ స్వరూపం ఏమాత్రం మారలేదు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగలేదు," అని రంగనాథ్ వివరించారు. అయితే, ఒక సాంకేతిక ఉల్లంఘన జరిగిందని ఆయన అంగీకరించారు. "చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఫుల్ టాంక్ లెవెల్) పరిధిలోకి వచ్చేలా ఫెన్సింగ్ వేశారు. ఇది నీటి ప్రవాహాన్ని ఆపకపోయినా, నిబంధనల ప్రకారం తప్పు. అందుకే ఆ ఫెన్సింగ్‌ను తొలగించాలని సూచించాం. ఇలాంటి పట్టా భూములు వేల సంఖ్యలో ఉన్నాయి. సోషల్ మీడియా ఒత్తిళ్లకు తలొగ్గకుండా, అన్ని కేసుల్లో ఒకేలా వ్యవహరిస్తాం," అని స్పష్టం చేశారు. చెరువుల్లోని పట్టా భూములను ఎవరైనా కొనుగోలు చేయవచ్చు, అమ్ముకోవచ్చు" అని రంగనాథ్ వివరించారు. ఇదిలా ఉండగా.. ఏవీ రంగనాథ్‌పై దాఖలైన పలు కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి కూల్చివేతలు చేపట్టారని మండిపడింది. ఈ క్రమంలో ఆయన్ను వెంటనే హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. అయితే, హైకోర్టు ఆదేశాలపై న్యాయపోరాటం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది.

ఏటీసీల తో ఉపాధి అవకాశాలు మెరుగు

- మొదటి పేజీ తరువాయి

ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు , అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం. ఆధునీకరిస్తోందన్నారు రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు.

మండలి ఎన్నికల సంగ్రామం షురూ..

- మొదటి పేజీ తరువాయి

మల్లన్న గడువుతో పాటు, 2021లో హైదరాబాద్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి గెలిచిన వాణీదేవిల ఆరేళ్ల గడువు ఒకే తేదీతో ముగుస్తుండటంతో.. నిబంధనల ప్రకారం మార్చి 2027 లోగా ఎన్నికలు జరగనున్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా, చాలా సంక్లిష్టంగా, దీర్ఘకాలికంగా సాగుతుంది. సాధారణ అసెంబ్లీ లేదా లోక్‌సభ ఓటర్ల జాబితా లాగా ఇది పాత జాబితా కొనసాగింపు కాకుండా, ప్రతి ఎన్నికకూ కొత్తగా నిబంధనల ప్రకారం సున్నా నుంచి ఓటర్లను నమోదు చేయాల్సి ఉంటుంది . నోటిఫికేషన్ లేదా పోలింగ్‌కు దాదాపు 4 నుంచి 5 నెలల ముందే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. త్వరలో ఓటర్ల జాబితా రూపకల్పన ప్రారంభించనున్నారు. అప్పటికే అభ్యర్థుల్ని ప్రకటిస్తే వారే ఓటర్ల నమోదు బాధ్యత తీసుకుంటారు. సాధారణ శాసనసభ లేదా లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు సమాజంలోని విద్యావంతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు , నిరుద్యోగుల రాజకీయ ఓటింగ్ ధోరణికి అద్దం పడతాయి. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన విద్యా, ఉద్యోగ, యువజన విధానాలపై పట్టభద్రుల అభిప్రాయం ఎలా ఉందో తెలుసుకోవడానికి ఇది ఒక కొలమానంగా మారనుంది. ఈ స్థానం పరిధిలో అనేక మంది యువత, గ్రూప్స్ అభ్యర్థులు ఓటర్లుగా ఉండటంతో రాజకీయ పార్టీలన్నీ రాబోయే ఎన్నికల్లో వీరి ప్రభావం ఎంతవరకూ ఉంటుందో అంచనా వేస్తున్నాయి. సమర్థవంతమైన, ప్రజల్లో పట్టున్న విద్యావంతులనే అభ్యర్థులుగా బరిలోకి దించాలన్న కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలతో సమర్థమైన యువ నేతల్ని అభ్యర్థులు ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని చూపించాలనుకునే బీఆర్ఎస్, బీజేపీ కూడా శక్తివంచన లేకుండా ప్రయత్నించనున్నాయి.

లోక్‌సభలో కొనసాగిన విపక్షాల ఆందోళన..

- మొదటి పేజీ తరువాయి

వెనక్కి తగ్గలేదు. నినాదాలతో సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. అయితే.. ఈ ఆందోళనల నడుమే కేంద్రం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ట్యాక్సేషన్ ఇతర చట్టాల సవరణ బిల్లు, అప్రప్రియేషన్ బిల్లు-2026ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టారు. దీంతో వెంటనే సభలో చర్చకు రాగా.. విపక్ష సభ్యులు ఇరు బిల్లులనూ వ్యతిరేకిస్తూ గందరగోళం సృష్టించారు. కానీ.. చివరకు మూజువాణి ఓటుతో రెండు బిల్లులూ ఆమోదం పొందాయి. ఆ తర్వాత సభను రేపటికి వాయిదా వేశారు స్పీకర్. కాగా.. నేటితో పార్లమెంట్ సమావేశాలు 12వ రోజుకు చేరుకోగా.. సభ ప్రారంభంలోనే విపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో సభాపతి సభను తొలుత మధ్యాహ్నం 12:00 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2:00 గంటలకు వాయిదా పడింది. అయితే.. ఈ సారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ప్రశ్నోత్తరాల సమయం జరగకపోవడం గమనార్హం.

మత్స్యకారుల సంక్షేమానికి పూర్తి ప్రాధాన్యం

- మొదటి పేజీ తరువాయి

ఉందన్నారు. సభ్యత్వ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫిష్ మార్కెట్ నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆన్‌లైన్‌లో చేపల విక్రయాలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దోహదం చేస్తుందని చెప్పుకొచ్చారు. రూ.1.34 కోట్ల ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను ప్రభుత్వం క్లియర్ చేసిందన్నారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షుల ప్రోటోకాల్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

కల్వకుంట్ల ఫ్యామిలిలో రచ్చ...

- మొదటి పేజీ తరువాయి

లేకుండా పార్టీ అధినేతను విమర్శించడం సహించలేని విషయమని సూచించారు. "అలానే కానివ్వండి" అనే స్వరం ద్వారా ఆమె మార్గంపై దూరం పాటించే వైఖరిని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్, కేటీఆర్, కవిత మధ్య వారసత్వం, నాయకత్వ పంపిణీపై అంతర్గత ఒత్తిళ్లు ఉన్నాయని గత నివేదికలు సూచిస్తున్నాయి. కవిత స్వతంత్ర పార్టీ ప్రయత్నాలు లేదా విమర్శలు ఈ ఘర్షణను బహిరంగం చేశాయి. కేటీఆర్ వ్యాఖ్యలు పార్టీలోని మిగతా నాయకులకు, కార్యకర్తలకు సందేశం ఇచ్చే ప్రయత్నంగా చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో కుటుంబ ఆధారిత పార్టీలు సాధారణం. అయితే ఇలాంటి విభేదాలు ఓటర్లలో గందరగోళం సృష్టించవచ్చు. ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్‌కు ఐక్యత అవసరం. కేటీఆర్ పార్టీని బలోపేతం చేసే ప్రయత్నంలో ఉన్నారు. కవిత తన మార్గంలో కొనసాగితే రాష్ట్ర రాజకీయాల్లో మరో కొత్త శక్తి ఆవిర్భవించే అవకాశం ఉంది. అయితే రెండు వైపులా ఉన్న విమర్శలు ప్రజల్లో నిరాశను కలిగించకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

మెటాపై కేసు నమోదు చేసిన ఆ డీసీపీని.. రేవంత్‌రెడ్డి బదిలీ చేశారు

- మొదటి పేజీ తరువాయి

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు.

సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించాం..

సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు గ్రాఖాజ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు గ్రాఖాజ బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

వరిసాగుకే మొగ్గు...

- మొదటి పేజీ తరువాయి

వరినే రైతులు ప్రధానంగా ఎంచుకున్నారు. జూన్ రెండో వారం నుంచి వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో ఆందోళన చెందిన అన్నదాతలు బోరు బావుల కింద నారుమళ్లు సిద్ధం చేసుకున్నారు. గత ఇరవై మూడో తేదీ వరకు సరైన వర్షాలు లేకపోవడంతో చాలా ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించినా ఇటీవల కురుస్తున్న వర్షాలతో రైతన్నల్లో మళ్లీ ఆశలు పూర్తిగా చిగురించాయి. నాలుగైదు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పాటు గోదావరి కృష్ణా నదుల్లోకి నీటి ఇన్‌ఫ్లో భారీగా పెరుగుతుండటంతో ఎల్ నినో భయాలన్నీ ఒక్కసారిగా తొలగిపోయాయి. దీనితో మెదక్ ఆసిఫాబాద్ నిజామాబాద్ కామారెడ్డి సంగారెడ్డి కొత్తగూడెం తదితర జిల్లాల్లో డెబ్బై ఐదు శాతానికి పైగా భూములు సాగులోకి వచ్చాయి. నిజామాబాద్ జిల్లాలో మూడు లక్షల ముప్పై వేలకు పైగా కామారెడ్డిలో రెండు లక్షల రెండు వేలకు పైగా కరీంనగర్ లో లక్షా నలభై తొమ్మిది వేలకు పైగా ఎకరాల్లో వరి పంట సాగైంది. ఆదిలాబాద్ జిల్లాలో అంచనా వేసిన దానికంటే ఎక్కువగా నూటఒక శాతం మేర సాగు విస్తీర్ణం నమోదైంది. అయితే నల్లగొండ సూర్యాపేట భువనగిరి వనపర్తి నాగర్‌కర్నూల్ ములుగు జగిత్యాల తదితర జిల్లాల్లో మాత్రం నలభై శాతం కూడా మొత్తం పంటల విస్తీర్ణం దాటలేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ రంగారెడ్డి ఖమ్మం జిల్లాల్లో సంతృప్తికరమైన వర్షాలు పడకపోవడంతో వరి నాట్లు ఇంకా పూర్తిగా పూర్తికాలేదు. వరి సాగులో ఎప్పుడూ ముందుండే నల్లగొండ జిల్లాలో ఈసారి పరిస్థితి చాలా దారుణంగా మారిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల నలభై ఒక్క వేల ఎకరాల్లో వరి పంట సాగు కావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం ఎనభై వేల ఎకరాలలోపే పరిమితమైంది. అంటే కేవలం పదిహేను శాతం మాత్రమే వరి సాగు జరిగినట్లు స్పష్టమవుతోంది.

మక్క రైతుకు మంచి రోజులు..

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్లో మక్కజొన్నల ధర రోజురోజుకూ పెరుగుతోంది. గతంలో క్వింటా ధర రూ.2400 ఉండగా క్రమంగా పెరిగి రూ.2630లకు చేరింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు ఉప్పుల రాజుకు చెందిన 226 బస్తాల మక్కలను సోమవారం సీతారామ అడ్డి ద్వారా వెంకటరమణ ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకులు క్వింటాకు రూ.2630ల చొప్పున కొనుగోలు చేశారు. మూడు నెలల క్రితం మద్దతు ధర రూ.2400లు పలికినప్పటికినీ మార్క్‌ఫెడ్ వారు కొనుగోలు చేసేందుకు రైతులకు చుక్కలు చూపించారు. మార్క్‌ఫెడ్ సెంటర్లలో రైతులు 15-20 రోజులపాటు పడిగాపులు కాయాల్సి వచ్చింది. దీంతో ప్రైవేటు వ్యాపారులు రూ.1700ల నుంచి రూ.1900 వరకు కొనుగోలు చేశారు. ప్రస్తుతం క్వింటాకు రూ.2630 పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇల్లంతకుంట మండలం లో
బీజేపీకి పార్టీ కి ఈటలకు భారీ షాక్..

బీఆర్ఎస్‌లోకి ముగ్గురు సర్పంచ్‌లు

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

హుజూరాబాద్: ఇల్లంతకుంట మండలంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లో నందినగర్ నివాసం లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సిరిసేడు సర్పంచ్ కుమార్ -శ్యామల వంతడువుల సర్పంచ్ రాజేష్ -మాధవి టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల మనసుల్లో ఇప్పటికీ చెక్కుచెదరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీజేపీ కూడా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాజకీయాలకే పరిమితమైందని అన్నారు.కాంగ్రెస్, బీజేపీ పాలనలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, గ్రామస్థాయిలో ఆ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.కేసీఆర్ గారు మళ్లీ తెలంగాణకు నాయకత్వం వహించాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని సర్పంచ్‌లు అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని, ఆయన నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు.హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ బలం రోజురోజుకూ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ రాజ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ విప్రా వెంకటేష్ పాల్గొన్నారు

సాంస్కృతిక యాత్రలపై ఆసక్తి

హైదరాబాద్:హైదరాబాద్ నుంచి ప్రయాణించే వారిలో సాంస్కృతిక యాత్రలపై ఆసక్తి గణనీయంగా పెరుగుతోందని స్కైస్కానర్ విడుదల చేసిన ఇండియా కల్చర్ ట్రావెల్ ఇండెక్స్ బంజారాహిల్స్ లో వెల్లడించింది. ప్రతి ఇద్దరిలో ఒకరు తమ సెలవులను సాంస్కృతిక అనుభవాల చుట్టూ ప్రణాళిక చేసుకుంటుండగా, 80 శాతం మంది ఇటీవలి కాలంలో ఇలాంటి యాత్రలపై ఆసక్తి పెరిగిందని తెలిపారు. ప్రాంతీయ వంటకాలు (56%), పండుగలు, వేడుకలు (54%), ఆధ్యాత్మిక యాత్రలు (51%) ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని అనుభవించేందుకు యాత్రికులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని స్కైస్కానర్ ప్రతినిధి నీల్ ఘోస్ తెలిపారు.

హిట్లర్ ఆదర్శంతో రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారు: ఈటల రాజేందర్

హైడ్రా అనేది పేదలను భయభ్రాంతులకు గురి చేసే సంస్థ అన్న ఈటల

పేదల నివాసాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని మండిపాటు

కోర్టుల ఆదేశాలను కూడా హైడ్రా లెక్కచేయడం లేదని వ్యాఖ్య

'హైడ్రా'పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హైడ్రా అనేది పేదల ఇళ్లను కూలగొట్టి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ఒక వేధింపుల సంస్థగా మారిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వానికి అధికారులను నియమించే విచక్షణాధికారం ఉండవచ్చు కానీ, పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసే అధికారం మాత్రం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని హైడ్రాను స్థాపించారని ఈటల అన్నారు. నాడు హిట్లర్ ప్రజలను వేధించి తీవ్ర విధ్వంసం సృష్టిస్తే, నేడు రేవంత్ రెడ్డి హైడ్రా ద్వారా తెలంగాణ ప్రజలను అదే రీతిలో వేధిస్తున్నారని ఆరోపించారు. నలభై, యాభై ఏళ్ల క్రితం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి చెరువులు, కాలువల పక్కన రెక్కల కష్టం మీద ఇళ్లు కట్టుకున్న పేదల నివాసాలను ఇప్పుడు నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కావాల్సిన బడా బాబులకు భూములు కట్టబెట్టడానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని బ్లాక్‌మెయిల్ చేయడానికే రేవంత్ రెడ్డి హైడ్రాను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని ఈటల విమర్శించారు. ప్రస్తుతం నగరంలో హైడ్రా భయంతో ఇల్లు కొనడానికి కూడా ప్రజలు జంకుతున్నారని వ్యాఖ్యానించారు. రెవెన్యూ, మున్సిపల్, హోం శాఖల కంటే హైడ్రా ఒక సుప్రీం శాఖలా వ్యవహరిస్తోందని, ఆఖరికి కోర్టుల ఆదేశాలను కూడా లెక్క చేయడం లేదని ధ్వజమెత్తారు. అసలు ఈ సంస్థ సీఎం రేవంత్ రెడ్డి మాటైనా వింటుందో లేదో అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు.

ప్రియుడి మోజులో భర్త, అత్త హత్యకు మహిళ కుట్ర

నిజామాబాద్: మోపాల్ మండలం మదక్పల్లిలో ప్రియుడి మోజులో భర్త, అత్త హత్యకు మహిళ కుట్ర పన్నిన ఘటన బయటపడింది. భార్య సోని వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నారని భర్త, అత్తను చంపేందుకు ప్లాన్ చేసింది. ఇంట్లో వండిన మీల్ మేకర్ కూరలో గడ్డి మందు కలిపి భర్త భూమయ్య, అత్త భూదేవ్వలకు వడ్డించింది. దాంతో బాధితులు భోజనం చేశాక అస్వస్థతకు గురైయారు. స్థానికులు వారిని వెంటనే ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. భర్త, అత్త ఫిర్యాదుతో పోలీసులు నిందితురాలు సోనిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

మల్లన్నకు అంత ఈజీ కాదా..?

వరంగల్, ఆగస్టు 4:చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఇప్పుడు తన పొలిటికల్ కెరీర్‌లో మరో అత్యంత కీలకమైన సవాలుకు సిద్ధమవుతున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన ఆయన, ప్రస్తుతం ఆ పార్టీతో తెగదెంపలు చేసుకుని సొంత రాజకీయం మొదలుపెట్టారు. 2027 మార్చితో ముగియనున్న తన పదవీకాలం ముగిసేలోపు, మళ్లీ అదే స్థానం నుంచి సొంత వేదిక ద్వారా గెలవాలనే లక్ష్యంతో సుదీర్ఘ పాదయాత్రకు రూపకల్పన చేస్తున్నారు.గతానికి -- ఇప్పటికీ మల్లన్న పొలిటికల్ ఇమేజ్‌లో చాలా స్పష్టమైన మార్పు వచ్చింది. ఒకప్పుడు తీన్మార్ మల్లన్న అంటే డిజిటల్ మీడియా ద్వారా ప్రభుత్వాలను, అక్రమాలను ప్రశ్నించే హార్డ్‌కోర్ వాయిస్‌గా యూత్‌లో, ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రుల్లో విశేషమైన ఆదరణ ఉండేది. ఆ ప్లాట్‌ఫామ్ తెచ్చిపెట్టిన క్రేజ్‌తోనే ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడే లక్షలాది ఓట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆ తదనంతరం కాంగ్రెస్‌లో చేరి బిఆర్ఎస్, బిజెపిలను తట్టుకుని ఎమ్మెల్సీ పీఠాన్ని అధిరోహించగలిగారు.కానీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన ఎంచుకున్న రాజకీయ దారి ఆయన పునాదులనే కదిలించిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. బీసీ ఐక్యత పేరుతో కొన్ని వర్గాలను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తూనే.. ఇతర కులాలను, సమాజంలోని కొన్ని విభాగాలను తీవ్రంగా విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలు ఆయనకున్న న్యూట్రల్ , ఎడ్యుకేటెడ్ ఓటర్ బేస్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. విద్యావంతులు, గ్రాడ్యుయేట్లు ఓటేసే ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కులగణనలు, వ్యక్తిగత దూషణల కంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు, శాసనమండలిలో వారి గళాన్ని వినిపించే వైఖరికే ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో మల్లన్న తన పాత ఇమేజ్‌ను పోగొట్టుకుని, దారి తప్పిన రాజకీయ నాయకుడిగా మిగిలిపోయారనే అభిప్రాయం సోషల్ మీడియా వేదికల్లో బాహాటంగానే కనిపిస్తోంది.రాబోయే ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలం, ఓటు బ్యాంకు అండగా ఉండవు. అటు బిఆర్ఎస్, ఇటు బిజెపిలు ఈ విస్తృత నియోజకవర్గంపై పట్టు సాధించేందుకు క్షేత్రస్థాయి నుంచి పక్కా వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ వైపు నుంచి అధికారిక అభ్యర్థి బరిలో ఉంటారు. ఇలాంటి త్రిముఖ లేదా చతుర్ముఖ పోరులో, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ లేకుండా, కేవలం సొంత ఇమేజ్‌తో బరిలోకి దిగడం మల్లన్నకు పెద్ద సాహసమే. అందుకే పాదయాత్ర ద్వారా మళ్లీ జనం లోకి వెళ్లి కోల్పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించుకోవాలని ఆయన భావిస్తున్నారు.పాదయాత్రలు చేయడం తేలికే అయినా.. పట్టభద్రుల మైండ్ సెట్‌ను మార్చడం మల్లన్నకు అంత సులభం కాకపోవచ్చు. ఒకవేళ పాదయాత్ర చేసినా కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఓట్లు సాధించలేకపోతే, గత కొన్నేళ్లుగా ఆయన చుట్టూ ఉన్న పొలిటికల్ హడావుడి, బిల్డప్ అంతా ఒక ప్రసహనంలా మారే ప్రమాదం ఉంది. తన పాత ఇమేజ్‌ను తిరిగి తెచ్చుకుని, విద్యావంతులను మెప్పించే సరైన అజెండాతో వస్తే తప్ప.. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోరు మల్లన్నకు ఆశాజనకంగా ఉండే అవకాశం కనిపించడం లేదు.

వడివడిగా బుల్లెట్ రైల్ హబ్ పనులు

హైదరాబాద్, ఆగస్టు 4: బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు గురించి తాజా సమాచారం అందుతోంది. శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో నిర్మాణం జరుగుతున్న బుల్లెట్ రైల్ హబ్కు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ నుంచి వికారాబాద్ మీదుగా పుణెకు వెళ్లనున్న రైలు మార్గాన్ని సూచిస్తున్నాయి. గూగుల్ ఎర్త్ మ్యాప్లలో ఈ మార్గం బహదూర్గూడ, సయ్యద్గూడ, పెద్ద గోల్కొండ, నందిపల్లి, రషీద్గూడ, మంఖాల్ గ్రామాల మీదుగా వెళ్తుందని స్పష్టం అవుతోంది. రైతులు ఈ మార్గం వల్ల తమ భూములు భూసేకరణకు గురవుతాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అధికారులు ఈ భూములను సేకరించనున్నట్లు రైతులకు తెలిపారు. అయితే, 6 గ్రామాల్లో భూసేకరణ జరుగుతుందనే అనుమానంతో రైతులు రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లారు. కానీ, వారికి సరైన సమాచారం అందించలేదు. దీంతో రైతుల ఆందోళన పెరిగింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటోలు పరిశీలిస్తే, రైలు మార్గం సుమారు 60 మీటర్ల వెడల్పు ఉందని తెలుస్తోంది. రైతులు తమ భూములలో 40 శాతం కోల్పోయామని, మళ్లీ భూసేకరణ జరిగితే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ మ్యాప్లోని మార్గాన్ని పరిశీలిస్తే, 3 నెలల క్రితం ఈ మార్గం ఖరారు చేయబడినట్లు తెలుస్తోంది. స్థానికులు చెప్పినట్లుగా, రైలు మార్గానికి సంబంధించిన గుర్తులను తమ పొలాలు, రహదారికి సమీపంలో వేశారని సమాచారం అందుతోంది. రవాణా రంగ నిపుణులు, హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు ఈ మార్గం కోసం కన్సల్టెంట్‌ను సంప్రదించినట్లు చెబుతున్నారు. బుల్లెట్ ట్రైన్ మార్గం 17.5 మీటర్ల వెడల్పు ఉంటుందని, మొదటి మూడు రకాల అలైన్మెంట్లు చిత్రీకరించుకున్నాక ఒకటే మార్గాన్ని ఖరారు చేస్తారని అధికారులు వివరించారు. రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీధర్ మాట్లాడుతూ, తమకు ఏ సమాచారం లేదని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.కేంద్ర ప్రభుత్వం 2026 బడ్జెట్లో దేశవ్యాప్తంగా ఏడు హై-స్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్ ప్రాజెక్టులను ప్రకటించింది. ఇందులో మూడు ప్రాజెక్టులు హైదరాబాద్ కేంద్రంగా ఉంటాయి. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల పరిధిలో నిర్మాణం కానున్నాయి. తెలంగాణ వాటా కీలకంగా మారనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం దూరం 2,028 కి.మీ కాగా, ఇందులో 512 కి.మీ మేర హైస్పీడ్ ట్రాక్ తెలంగాణలోనే రానుంది. హైదరాబాద్-చెన్నై ప్రాజెక్టును ఎన్హెచ్ఎస్ఆర్సీఎల్ మొదట నార్కట్పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ప్రతిపాదించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఫ్యూచర్ సిటీ, నాగార్జునసాగర్ వైపు మార్గాన్ని మార్చారు. అలాగే, హైదరాబాద్-బెంగళూరు మార్గం తొలుత మహబూబ్నగర్, వనపర్తి రోడ్ వైపు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో మార్గాన్ని మార్చారు. హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల ఎలైన్మెంట్, విశేషాలతో రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్రాజ్ కేబినెట్కు నివేదిక అందించారు.శంషాబాద్లో బుల్లెట్ హబ్ నిర్మాణం జరుగుతోంది. హైదరాబాద్ దక్షిణ భారతదేశ హైస్పీడ్ రైలు నెట్వర్క్కు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేలా మూడు కారిడార్లకు శంషాబాద్ వద్ద కామన్ హబ్ ప్రతిపాదించారు. ఈ మూడు మార్గాల ఎలైన్మెంట్లు కొంత దూరం రీజినల్ రింగ్ రోడ్కు సమాంతరంగా వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు. హైదరాబాద్-పుణె-ముంబయి ప్రాజెక్టు డీపీఆర్ ఇప్పటికే రైల్వే బోర్డుకు చేరింది. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై ప్రాజెక్టులకు డీపీఆర్ రూపకల్పన కొనసాగుతోంది. హైస్పీడ్ కారిడార్ స్టేషన్లను వీలైన చోటల్లా మెట్రో రైలుతో అనుసంధానిస్తారు.

తెలంగాణలో ఇంజనీరింగ్
విద్యార్థుల కరువు

హైదరాబాద్, ఆగస్టు 4:తెలంగాణాలో ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థుల వేటలో పడ్డాయి. కన్వీనర్ కోటా, మేనేజ్మెంట్ కోటా సీట్లు భర్తీ కాకపోవడంతో ఏమి చేయాలో తోచక తలపట్టుకుంటున్నాయి. ఇప్పటికే రెండు విడతల కౌన్సిలింగ్ అయిపొయింది. శుక్రవారం నుంచి మూడో విడత చివరి కౌన్సిలింగ్ జరుగుతుంది. ఇంకా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తిచేసుకోని విద్యార్థులు వెంటనే స్లాట్ బుక్ చేసుకొని హెల్ప్ లైన్ కేంద్రాలకు వెళ్లాలని యాజమాన్యాలు బతిమాలుతున్నాయి. అయినా సరే పూర్తి సీట్లు భర్తీ అయ్యే పరిస్థితి కనిపించడం లేదని యాజమాన్యాలు దిగులుపెట్టుకున్నాయి.తెలంగాణాలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో 22,972 సీట్లు మిగిలిపోయాయి. మేనేజ్మెంట్ కోటాకు కూడా భారీగా డిమాండ్ తగ్గినట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలాల్లో కన్వీనర్ కోటాలో మొత్తం 94,424 సీట్లు ఉండగా రెండు విడతలుగా జరిగిన కౌన్సిలింగ్ లో 71,452 సీట్లు భర్తీ అయ్యాయి. మిగిలిన సీట్లు భర్తీ కావడానికి ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు కొత్త దారులు వెదుకుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీ విషయంలో కన్సలెంట్లు కీలక పాత్ర పోషిస్తుంటారన్నది బహిరంగ రహస్యం. జూనియర్ కాలేజీ నిర్వాహకులు, అక్కడ పనిచేసే లెక్చరర్ల ద్వారా విద్యార్థులను ఆకర్షిస్తుంటారు. అయితే కొన్ని పేరున్న ఇంజనీరింగ్ కళాశాలలు గత కొన్నేళ్లుగా వారిని దగ్గరకు రానివ్వడం లేదు. ఇప్పుడు పరిస్థితి తలకిందులు కావడంతో పెద్ద కాలేజీలు సైతం కన్సల్టెంట్ల వద్దకు పరుగులు తీస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.నిన్నా మొన్నటి దాకా యాజమాన్యం ఇచ్చింది తీసుకొన్న కన్సల్టెంట్ల పంట పండింది. ఇంజనీరింగ్ కళాశాలల్లో కన్వీనర్ కోటా, మేనేజ్మెంట్ కోటాలో ఐదు సీట్లు భర్తీ చేసిన వారికి రెండు సీట్లు ఉచితంగా ఆఫర్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎల్బీ నగర్, హయాత్ నగర్ ప్రాంతాల్లోని కాలేజీలు ఒక అడుగు ముందుకేసి ఒకటికీ ఒకటి ఉచితం అంటూ ఊరిస్తున్నట్లు సమాచారం. బాచుపల్లి, నిజాం పేట్, ఘట్ కేసర్ ప్రాంతాల్లోని కాలేజీలు సైతం మేనేజ్మెంట్ కోటా భర్తీ చేయడానికి కన్సల్టెంట్ల చుట్టూ తిరుగుతున్నట్లు చెబుతున్నారు.

హైదరాబాద్ కు భారీ వర్ష సూచన..

ఎల్లో అలర్ట్ జారీ

వాయుగుండం కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు

హైదరాబాద్ లో నేడు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణలో వర్షాలు విరామం లేకుండా కురుస్తున్నాయి. వీటి ప్రభావంతో నేడు హైదరాబాద్ నగరం వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు నగర ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం రోజంతా మేఘావృతమై ఉంటుందని, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిన్న హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వర్షం ముంచెత్తింది. గడిచిన 24 గంటల్లో కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా... వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రోడ్లపైకి వస్తున్న వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జూరాల ప్రాజెక్టు కు కొనసాగుతున్న భారీ వరద

మహబూబ్ నగర్:భారీ వర్షాల నేపథ్యంలో జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దాంతో అధికారులు 27 గేట్లు ఎత్తివేసారు. ఇన్ ఫ్లో: 205000 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో: 2,14,338 క్యూసెక్కులు, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516. మీటర్లు, ప్రస్తుత నీటిమట్టం..317.490 మీటర్లు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు.ప్రస్తుత నీటి సామర్థ్యం: 7.627 టీఎంసీలు. ఎగువ,దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్తు ఉత్పత్తి కొనసాగుతోంది.

హైదరాబాద్‌లో భారీగా మసాలా పదార్థాల ఆహార కల్తీ గుట్టురట్టు..

హైదరాబాద్:హైదరాబాద్ లో హెచ్-ఫాస్ట్ జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు 13 సంస్థల్లో తనిఖీలు నిర్వహించి 25 వేల కిలోల మసాలా దినుసులను స్వాధీనం చేసుకున్నారు.మసాలా దినుసుల్లో సింథటిక్ రంగులు, ఇండస్ట్రియల్ డైలు, టాల్కమ్ పౌడర్, రైస్ బ్రాన్ ఆయిల్ కలిపి రంగు, మెరుపు, బరువు పెంచినట్లు అధికారులు గుర్తించారు. ఇవి క్యాన్సర్‌తో పాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గత 140 రోజుల్లో హెచ్-ఫాస్ట్ 659 తనిఖీలు నిర్వహించి 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. దాదాపు 2.46 లక్షల కిలోల అనుమానిత కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో మసాలా దినుసులు, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మాంసం, పనీర్, పాల ఉత్పత్తులు, పండ్లు, ఊరగాయలు, టీ పొడి, తాగునీరు ఉన్నాయి.

నడి రోడ్డుపై వ్యక్తిపై హత్యాయత్నం

హైదరాబాద్:నడి రోడ్డు పై వ్యక్తిని దారుణంగా చంపే ప్రయత్నం చేసారు దుండగులు. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి కాలనీలో ఘటన జరిగింది. హమేర్(35) అనే వ్యక్తిపై హత్యయత్నం చేసారు. హమేర్ పై గంజాయి బ్యాచ్ కత్తితో దాడి చేసిందని సమాచారం. స్థానికులు బాధితున్ని హాస్పిటల్ కు తరలించారు.అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. హమేర్ పై గతంలో పలు చోరీ కేసులు నమోదు అయినట్లు సమాచారం. పాత కక్షలు, ఆర్థిక లావాదేవీలు కారణంగానే దాడి చేసినట్లు సమాచారం.

శ్రీ పబ్బతి ఆంజనేయస్వామిని దర్శించుకున్న

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

పదర, ఆగస్టు 4 (ప్రజావాణి/న్యూస్‌లైన్): నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి వారిని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

పూర్ణకుంభ స్వాగతం -- ప్రత్యేక పూజలు

ఆలయ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనాలతో ఆశీస్సులు అందజేశారు. ప్రజా సంక్షేమానికి ప్రార్థనలు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, యువత విద్య మరియు ఉపాధి రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నట్లు చెప్పారు. జిల్లాను సమగ్రాభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు స్వామివారి ఆశీస్సులు

ఉండాలని ఆకాంక్షించారు.

ఆలయ విశిష్టతపై సమీక్ష

ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య క్షేత్ర చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, నిత్య పూజా కార్యక్రమాలు మరియు వార్షిక ఉత్సవాల ప్రాముఖ్యతను కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తుల నమ్మకాలను ప్రతిబింబించే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ దేవాలయం నిలుస్తోందని పేర్కొన్నారు.వసతుల పరిశీలన ఉ మొక్కలు నాటడం అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. భక్తులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీటి సరఫరాపై అధికారులతో ఆరా తీశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర ప్రాంగణంలో ఆయన ఒక మొక్కను నాటారు.?ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, స్థానిక ఎస్సై, వివిధ శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టు తో పూర్తిస్థాయిలో

ఆయకట్టుకు సాగునీరు...

జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్మై న్యూస్):జూరాల ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాలతో ప్రస్తుతం వస్తున్న వరద నీటితో అన్ని రిజర్వాయర్లను నింపుకోవడంతో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మ్యాపును, వివిధ రిజిస్టర్ లను పరిశీలించారు. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కొద్దిరోజులుగా కృష్ణా నదికి పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం, గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న, ఎత్తిపోతల పథకాలకు, సమాంతర కాలువలకు వినియోగిస్తున్న వరద నీటి, తదితర వివరాలను సంబంధిత ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ గేట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడి యంత్రాల పనితీరు, సిబ్బంది వివరాలను అడిగారు. పవర్ హౌస్ నుంచి ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూరాల కుడి కాలువ లైనింగ్ మరమ్మత్తులు, ఇతర పనులను వేసవిలోనే పూర్తి చేయాలని చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందాలంటే కాలువల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నిర్వహణకు వచ్చే నిధులను ఎప్పటికప్పుడు సద్వినియోగం

చేసుకుంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. జూరాల కుడికాలువ ద్వారా ఆర్డిఎస్ పరిధిలోని లింక్ కెనాల్సు కు నీటిని మళ్లించేందుకు ప్రయత్నించాలని, ఫలితంగా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నప్పటికీ కాలువల పరిధిలోని రైతులు ప్రస్తుతం నీటిని విడుదల చేస్తుండడంతో వరి సాగు చేసే అవకాశం ఉందన్నారు. వరి పండించే రైతుల పంటలు చేతికొచ్చే వరకు కాలువల ద్వారా వరి సాగుకు నీటి లభ్యత గురించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని గూడెం దొడ్డి, ర్యాలంపాడు, తదితర రిజర్వాయర్లను ప్రస్తుతం వస్తున్న వరద నీటితో పూర్తి స్థాయిలో నింపుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల గేట్లు తెరవడంతో సెలవు రోజుల్లో పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నందున వంతెనపై ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సందర్శకులు ఘాట్ల వద్ద నీళ్లలోకి దిగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించేందుకు ఇటీవల జిల్లాలో పర్యటించిన రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని, ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయిలో సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, డిఈ నాగేశ్వరరావు, తహసిల్దార్ నందిని, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి...

పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్మై న్యూస్); గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో గ్రామాల అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షా సమావేశం లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిర్వహించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ

గద్వాల నియోజకవర్గంలో గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి గ్రామాలలో ఎదీ-+ ఛుఎ + పథకం ద్వారా గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, మహిళా సంఘాల భవనము ఏ గ్రామాలలో నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి విషయాల పై అధికారుల తో ఆరా తీశారు. అన్ని గ్రామాలలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలి. గ్రామాలలో ఎంత మేరకు నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగింది ఎక్కడ ఇబ్బందిగా ఉన్నది వాటిని వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలి సూచించారు.ప్రజాప్రతినిధులతో గ్రామ సర్పంచ్లతో సమన్వయంతో అధికారులు గ్రామాలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.గతంలో గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయడం జరిగిందో అదే విధంగా నూతన సర్పంచులు కూడా గ్రామ అభివృద్ధికి సహకరించాలి అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెంది ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు..గ్రామాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు..

రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి ...

నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్మై న్యూస్):గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు నీటిని సరైన క్రమంలో వాడుకునేలా చూడాలని

అధికారులను ఆదేశించారు.రైతులతో సమన్వయం చేసుకోని వర్షాభావ స్థితిని, ఎల్నినో ప్రభావాన్నీ రైతులకు వివరించి సాగునీటి వినియోగం తెలపాలని ఆరు తడి పంటలను వేసుకొనేలా చూడాలని తెలిపారు. ప్రతి చెరువును వీలైనంత త్వరగా నీటితో నింపాలని కర్ణాటక ఆల్మట్టి నారాయణపురం నుండి వచ్చిన నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలి రెండు పంటలకు ఉపయోగించుకోవాలని దశలవారీగా నీటిని వినియోగించుకోవాలని సూచించారు.నారాయణపూర్ డ్యామ్ నుండి డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. రిజర్వాయర్ చెరువులు, కుంటలు లో నీళ్లు నిలువ ఉంచాలి రైతులకు ఉపయోగపడే విధంగా రైతులు వినియోగించుకోవాలని సూచించారు.నీటి ఎక్కువ వృధా కాకుండా సరిపడా నీటిని వార పద్ధతి ద్వారా నీటిని విడుదల చేయాలని సూచించారు. రైతులు అధికారులతో సమన్వయంతో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

194 యూనిట్లు వాడినా రూ.1,146 బిల్లు..!

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఎక్కడ?

వేములవాడ, ఆగస్టు 4 (స్మై న్యూస్):తెలంగాణ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో, వేములవాడలో 194 యూనిట్లు మాత్రమే వినియోగించిన ఓ గృహ వినియోగదారుడికి రూ.1,146 విద్యుత్ బిల్లు రావడం చర్చనీయాంశంగా మారింది విద్యుత్ బిల్లు ప్రకారం 30 రోజులకు 194 యూనిట్లు వినియోగించగా, మొత్తం రూ.1,146 చెల్లించాలని పేర్కొన్నారు. అదే బిల్లులో యూనిట్‌కు రూ.2.62 చొప్పున రూ.510.21 సబ్సిడీ చూపించినప్పటికీ, వినియోగదారుడు పూర్తి బిల్లు ఎందుకు చెల్లించాల్సి వస్తోందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకానికి అర్హత ఉన్నప్పటికీ బిల్లు రావడంపై విద్యుత్ శాఖ స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకం పూర్తిస్థాయిలో అమలవుతోందా? లేదా సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు వస్తున్నాయా? అనే విషయాలను అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

CESSL ELECTRICITY BILL CUM NOTICE
SC No. 20107-22065
USC No. 20306873
Total Due: 1146.00
Bill Amount: 1146.00
Due Date: 17-08-2026
Last Paid Date: 01-09-2026
Last Paid Amount: 862.00
Grievance Redressal CALL 1912
TOLL FREE: 18004250104

ఎస్ఐఆర్‌కు ఆగస్టు 10 వరకు

గడువు పొడిగింపు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విజయానికి రాజకీయ పార్టీల సహకారం కీలకం

జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్మై న్యూస్):ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విజయవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ కోరారు.మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,03,859 ఎన్యూమరేషన్ ఫారాల్లో 4,38,852 (87.10 శాతం) ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు.మరో 63,488 (12.60 శాతం) యూఈఎఫ్‌లు,1,519 (0.30 శాతం) ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.మిగిలిన డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గైర్హాజరు,వలస వెళ్లిన, మృతి చెందిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా

ధృవీకరించాలన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐర్ కార్యక్రమం సజావుగా కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.తమ పరిశీలనలో గుర్తించిన పలు అంశాలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి,కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యే కలిసిన ఐజేయ యూనియన్

ఐజేయూ దేవరకద్ర మండల నూతన మండల కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే

దేవరకద్ర ఆగస్టు 4 (స్మై న్యూస్); దేవరకద్ర మండల ఐజేయూ యూనియన్ నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వార్త రిపోర్టర్ యాకుబ్ మరియు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యల గురించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలోనే సొంత డబ్బులతో హెల్త్ ఇన్సూరెన్స్ చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా డీఎస్సీ డీవో

జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్మై న్యూస్): గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని జిల్లా ఎఎసిడిఓ నాగరాజు డీఎస్సీ డివో (ఖీూజ) గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమం ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు

జోగులాంబ గద్వాల, ఆగస్టు 4(స్మై న్యూస్): గద్వాల పట్టణంలోని పెద్ద అగ్రహారంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గట్టు శ్రీధర్ రావు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం ఆకు పూజ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు.

లింగారెడ్డిగూడలో ఘనంగా వనమహోత్సవం

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 4 (స్మై న్యూస్): రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం లోని లింగారెడ్డిగూడలో మంగళవారం వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులకు పండ్ల మొక్కలను పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు బుధవారం 05 ఆగస్టు 2026

ఆగస్టు 6 విద్యార్థుల మహా ధర్నాను విజయవంతం చేయాలి

ఎస్ఎఫ్ఐ పిలుపు

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 4 (స్మై న్యూస్): విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్య బలోపేతమే లక్ష్యంగా ఆగస్టు 6న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిర్వహించనున్న 'ఛలో

హైదరాబాద్' విద్యార్థుల మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా రంగంలోని సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ పోరాటంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, చరణ్, నాయకులు శివ, రాంచరణ్, తరుణ్, రాజేష్, శ్రీనేతన్ తదితరులు పాల్గొన్నారు.

శివయ్య కోసం మార్వాడీల కావడి యాత్ర

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో శ్రావణమాసం సందర్భంగా షాద్‌నగర్ మార్వాడి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కావడి యాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామ్ మందిర్ నుంచి పవిత్ర జలాలను కావడిలలో మోసుకుంటూ భక్తులు కాలినడకన రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని శివలింగానికి అభిషేకం చేశారు. యాత్రలో మహిళలు, పురుషులు, చిన్నారులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక

పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ తదితరులు పాల్గొని భక్తులను అభినందించారు. పార్వతీ-- పరమేశ్వరుల వేషధారణ, మహిళల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సిద్ధాపూర్‌కు 'కాక్రోచ్'ల రాక..

డంపింగ్ యార్డ్ వివాదంపై జాతీయ స్థాయిలో దృష్టి

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 4 (స్మై న్యూస్): రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన 641 జీవోపై కొనసాగుతున్న ఉద్యమంపై క్లైమేట్ ఫ్రంట్ తెలంగాణ స్టీరింగ్ కమిటీ దృష్టి సారించింది. కమిటీ సభ్యులు రుచిత్ ఆశా కమల్, అన్సారి, అరుణ్య జ్యోతి తదితరులు గ్రామాన్ని సందర్శించి, డంపింగ్ యార్డ్ వల్ల ఎదురయ్యే సమస్యలపై గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. స్థానిక పోలీసులు గ్రామంలోకి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని కమిటీ సభ్యులు ఆరోపించారు. అనంతరం డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ కన్వీనర్ ఎం. రాంబల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ప్రజలకు, పర్యావరణానికి ముప్పు ఉంటే క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వాలకు నివేదిక అందిస్తామని క్లైమేట్ ఫ్రంట్ ప్రతినిధులు తెలిపారు. అవసరమైతే ప్రజల న్యాయం కోసం ఉద్యమిస్తామని పేర్కొన్నారు. క్లైమేట్ ఫ్రంట్ పర్యటనతో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

వర్షా కాల వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి...

ఉట్కూర్ ఆగస్టు 4(స్మై న్యూస్) నారం పేట జిల్లా ఉట్కూరు మండలం నియోజకవర్గం లో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట జిల్లా డిఆర్డిఓ వెంకటరాములు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. మంగళవారం ఉట్కూరు మండలం పెద్ద చెట్టు గ్రామంలో నిర్వహించిన అన్న ప్రసన్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఐకెపి మహిళ సమాఖ్య భవనాన్ని పరిశీలించిన డిఆర్డిఓ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భావన నిర్మాణాన్ని నాణ్యత పరిమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి మహిళా సంఘాల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం శిథిల వ్యవస్థకు చేరుకున్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి. ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు గర్భిణులు, బాలింతలకు నానమైన పోషక ఆరాని నిర్ణీత మెనూ ప్రకారం అందించాలని వర్షాకాలంలో జ్వరం. డెంగి. మరేలియా. వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి వెంకటేష్. ఉప సర్పంచ్ స్వాతి. పంచాయతీ కార్యదర్శి భవిత. వార్డు సబ్బులు. అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏటీసీల తో ఉపాధి అవకాశాలు మెరుగు

యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం

విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం

మంత్రి వివేక్ వెంకటస్వామి

రుద్రంగిలో రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రానికి భూమి పూజ, అలాగే రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణా శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె

వేములవాడ ఆగస్టు 4 (స్మై న్యూస్): అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం ఆధునీకరిస్తోందన్నారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు. మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు.

పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ

ఏటీసీల ద్వారా ప్రస్తుత పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ప్రత్యేక చొరవతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. ప్రస్తుత మార్కెట్ డిమాండ్ అవసరమైన కోర్సులు రూపొందించారని తెలిపారు. ఏటీసీల్లో ఏడు కోర్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఏఐ, డ్రోన్ టెక్నాలజీ, ఇతర ఆధునిక కోర్సులలో శిక్షణ అందించి.. ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఏటీసీ కేంద్రం ఈ ప్రాంతం వారికి చాలా కీలకమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకుల తిరుపతి, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్ గండి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ప్రేక్షకుల ముందుకు

ఏఐ చిత్రం 'వనమోహిని'

హైదరాబాద్, ఆగస్టు 4: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో రూపొందుతున్న 'వనమోహిని' చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత, శంకర భగవాన్ హ్యూమానిటీ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ శంకర భగవాన్ ఋషి తెలిపారు. సమాజంలో మహిళల గౌరవం, వారి ప్రాధాన్యత, విలువలను ప్రతిబింబించే సామాజిక సందేశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం సినిమా నిర్మాణం సుమారు 60 శాతం పూర్తయిందని, మొత్తం 150 నిమిషాల నిడివితో ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు 150 నిమిషాల నిడివి గల పూర్తిస్థాయి ఏఐ ఫీచర్ ఫిల్మ్ రూపొందిన దాఖలాలు చాలా అరుదని, ఆ దిశగా 'వనమోహిని' ఒక వినూత్న ప్రయత్నంగా నిలవబోతోందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం

వెల్లడించింది. సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన కార్యక్రమంలో 'వనమోహిని' సినిమా పోస్టర్‌తో పాటు టీజర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర భగవాన్ ఋషి మాట్లాడుతూ, శంకర భగవాన్ హ్యూమానిటీ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆర్థిక వనరులు సమకూర్చే లక్ష్యంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సినిమా ద్వారా వచ్చే ఆదాయాన్ని అనాథాశ్రమం ఏర్పాటు చేయడం, విద్య, వైద్యం, అన్నదానం తదితర సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామని చెప్పారు. అలాగే 'వనమోహిని' చిత్రాన్ని 'బోలేనాథ్ ఛానల్' యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందానికి చెందిన శంకర భగవాన్ ఋషి గారు, గంప నాగరాజు, గొట్టిపాముల మణికుమార్, శౌరి పసల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపార వేత్త సోని శ్రీనివాస్ (బేగం బజార్), శ్రీరామ్ కుమార్ జోషి (నేషనల్ ప్రెసిడెంట్ గోరక్షా -- రాష్ట్రీయ వానరసేన), ప్రాచి జైన్ (బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు) పాల్గొని చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ, సామాజిక, మీడియా రంగాల ప్రముఖులు హాజరయ్యారు.

షాద్‌నగర్ సీ ఎస్ కె వెంచర్‌లో

బీరప్ప దేవాలయ స్థల వివాదం

16 ఏళ్ల తర్వాత మళ్లీ తెరపైకి ప్లాట్ యజమానుల ఆందోళన

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 4 (స్మై న్యూస్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ శివారులోని సీ ఎస్ కె వెంచర్‌లో బీరప్ప దేవాలయ స్థల వివాదం 16 ఏళ్ల తర్వాత మళ్లీ తెరపైకి వచ్చింది. హెచ్ఎండీఏ అనుమతులతో 2010లో ఏర్పాటు చేసిన వెంచర్‌లోని ప్లాట్లపై ప్రస్తుతం గుడి స్థలానికి సంబంధించిన వివాదం నెలకొంది. సర్వే నంబర్ 364/ఇ, 365లోని మొత్తం 1.38 ఎకరాల భూమిని 2010లో సీ ఎస్ కె రియల్టర్స్ లిమిటెడ్ కొనుగోలు చేసి, నిబంధనల ప్రకారం నాలా కన్వర్షన్ పూర్తి చేసి హెచ్ఎండీఏ అనుమతులతో లేఅవుట్ ఏర్పాటు చేసినట్లు సీ ఎస్ కె యాజమాన్యం పేర్కొంది. అనంతరం ప్లాట్లను ప్రజలకు విక్రయించినట్లు తెలిపింది. అయితే ప్రస్తుతం సుమారు 10 గుంటల స్థలాన్ని బీరప్ప దేవాలయానికి సంబంధించిన భూమిగా పేర్కొంటూ వివాదం తలెత్తింది. దేవాలయానికి స్థలం కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, బీజేపీ నాయకులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు

డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, చట్టబద్ధంగా డబ్బులు చెల్లించి ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు తమ ఆస్తి హక్కులను కాపాడాలని కోరుతున్నారు. 16 ఏళ్లుగా ఎలాంటి అభ్యంతరాలు లేకుండా తమ ప్లాట్లను కలిగి ఉన్నామని, ఇప్పుడు గుడి పేరుతో తమ ఆస్తులపై వివాదం సృష్టించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గుడి నిర్మాణానికి ప్రయత్నం జరగడంతో వివాదం పోలీస్ స్టేషన్‌కు చేరిందని, సమస్య పరిష్కారమయ్యే వరకు ఇరువర్గాలు స్థలంలోకి ప్రవేశించరాదని పోలీసుల సమక్షంలో అంగీకరించినట్లు ప్లాట్ యజమానులు తెలిపారు. తమ వద్ద అన్ని చట్టబద్ధ పత్రాలు ఉన్నాయని, అక్రమంగా తమ స్థలాల్లోకి ప్రవేశిస్తే న్యాయపరంగా పోరాడుతామని స్పష్టం చేశారు. దేవాలయ స్థలం అంశాన్ని పరిష్కరించే క్రమంలో చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారి హక్కులకు భంగం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఆలయ స్థల వివాదంపై రాజకీయాలు వద్దు...

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 4 (స్మై న్యూస్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే వెంచర్‌లోని బీరప్ప దేవాలయ స్థల వివాదంపై వాస్తవాలను పూర్తిగా పరిశీలించి, అందరికీ ఆమోదయోగ్యంగా ఆలయ స్థలం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. మంగళవారం కురువ సంఘం నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి సమస్యను వివరించారు. ఆలయాలు మన ఆత్మగౌరవానికి ప్రతీకలని, వాటికి భంగం కలగకుండా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వివాదంపై పూర్తిస్థాయిలో విచారణకు కొంత సమయం ఇవ్వాలని, రాజకీయాలకు

తావివ్వకుండా వాస్తవాల ఆధారంగా న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరికి ప్రాణహాని..?
రిపోర్టర్ పై రెక్కీ కలకలం..

వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టుపై మాస్టర్ స్కెచ్చా..?
వరుస పత్రిక కథనాలతో కుదేలైన అక్రమార్కులు..!
అక్రమ ఇసుక, భూ దందా కథనాలతో రగిలిపోయారా..?
రెక్కీ ఆరోపణలతో ఉలిక్కిపడ్డ లక్ష్మీదేవిపల్లి
రెక్కీ స్కెచ్ ప్రధాన సూత్రధారులు ఆ ఇద్దరేనా..?

లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 4 (స్మైల్ న్యూస్):అధికార, రాజకీయ అండదండలతో అమాయక గిరిజనుల భూములను కొల్లగొడుతున్న అక్రమ దందాదారులపై, అలాగే అక్రమ ఇసుక రవాణాపై వరుస కథనాలు ప్రచురిస్తూ వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న స్థానిక విలేకరిను హతమార్చేందుకు మాజీ వైస్ ఎంపీపీ కుమారులు రెక్కీ స్కెచ్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు లక్ష్మీదేవిపల్లి మండలంలో కలకలం రేపుతున్నాయి. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తున్న పాత్రికేయుడిని సోదరులు ఇద్దరు లక్ష్యంగా చేసుకుని నిఘా పెట్టారనే ప్రచారం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. గతంలో స్థానికంగా ప్రశ్నించిన కొంతమందిపై రెక్కీ స్కెచ్ ద్వారానే దాడులు జరిగిన ఘటనలు కూడా ఇప్పుడు మరోసారి చర్చకు వస్తున్నాయి. సోదరులు ఇద్దరు తమ అక్రమ సామ్రాజ్యాన్ని మరింతగా బలోపేతం చేసుకునేందుకు అడ్డు వచ్చిన వారిపై తప్పుడు కేసులు పెట్టించడమే కాకుండా ఎస్టీ వర్సెస్ ఎస్టీల మధ్య మనస్పర్థలు ఏర్పడేలా ముడి వేసి గొడవలకు తావిచ్చేలా వ్యవహరిస్తాడని అతని చర్యల వల్ల బాధపడిన వ్యక్తుల అనుభవాలు చెబుతున్నాయి. గతంలో కూడా తన బైక్‌కు అడ్డు వచ్చిందనే నెపంతో ఒక శునకాన్ని కరెంట్ షాక్ ఇచ్చి హతమార్చిన ఘటనను స్థానికులు గుర్తు చేస్తున్నారు.బాధిత విలేకరి తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో స్థానికంగా ఉండే బాధిత విలేకరి కు ప్రాణహాని ఉందంటూ వినిపిస్తున్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అక్రమ ఇసుక రవాణా, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ భూముల కబ్జాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై వరుస కథనాలు ప్రచురిస్తున్న నేపథ్యంలో తనపై కొందరు నిఘా పెట్టి రెక్కీ నిర్వహిస్తున్నారని బాధిత విలేకరి ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారగా జర్నలిస్టు వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది.

నిజాలు రాసే విలేకరిని హతమార్చే ప్రయత్నమా..?

బాధిత విలేకరి వాదన ప్రకారం ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి భూ అక్రమణాలకు పాల్పడుతూ అమాయక గిరిజనులను మోసం చేసేందుకు ఎస్టీ వర్సెస్ ఎస్టీలు గొడవలకు పాల్పడేలా ప్రలోభాలకు గురిచేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ కుమారులు, అలాగే వారు చేస్తున్న అక్రమ ఇసుక దందాలపై గత కొంతకాలంగా పత్రికల ద్వారా వార్తా కథనాలు ప్రచురించిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో విలేకరిను అడ్డు తొలగించే పనిలో ఆ సోదరులు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక దందాదారులతో పాటు వారి ముఖ్య అనుచరులు ఇటీవల విలేకరి రాకపోకలు, విధుల నిర్వహణ సమయాలపై ఆరా తీస్తున్నారని తనపై రెక్కీ నిర్వహిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంపై స్థానికులకు అనుమానాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ కుమారుల తీరుపై స్థానికంగా పలు రకాల ప్రచారాలు జరుగుతున్నాయని తన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. సోదరులు చేసిన భూ దందాల పై, అక్రమ ఇసుక దందా పై కథనాలు రాస్తున్న విలేకరి పట్ల మధ్యవర్తుల సహాయంతో డబ్బుల ఆశతో ప్రలోభపెట్టినా వినకుండా నిజాలను వెలుగులోకి తీసుకువస్తున్న ఆయనను హతమార్చేందుకు కుట్ర జరుగుతోందనే తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీనితో స్థానికంగా నడిచే అక్రమ వ్యవహారాలపై కథనాలు వెలుగులోకి రావడంతో అసహనం వ్యక్తమైందని అదే కారణంగా తనను లక్ష్యంగా చేసుకున్నారని బాధిత విలేకరి ఆరోపిస్తున్నారు. తన కదలికలపై నిఘా పెట్టడం వెనుక ఎవరు ఉన్నారనే విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పోలీసు శాఖ స్పందించి నిజానిజాలు తేల్చాలని స్థానికులు కోరుతున్నారు. ఏజెన్సీ చట్టాల అమలు, ఆదివాసీ భూముల పరిరక్షణ, అక్రమ ఇసుక రవాణా, భూ కబ్జాలపై వరుస కథనాలు ప్రచురించినందువల్లే తనపై కక్ష పెంచుకున్నారని బాధిత విలేకరి ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న పాత్రికేయుల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు.

రెక్కీ ఆరోపణలతో ఉలిక్కిపడ్డ లక్ష్మీదేవిపల్లి

విలేకరిని హతమార్చాలానే కుట్ర ఆరోపణలు వెలుగులోకి రావడంతో లక్ష్మీదేవిపల్లి మండలంలో తీవ్ర చర్చ మొదలైంది. గతంలో కూడా ప్రజా సమస్యలను ప్రశ్నించిన వ్యక్తులపై దాడులు జరిగాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విలేకరి భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. గతంలో జరిగిన అనేక దాడుల వెనక ఆరోపణలు ఎదుర్కొంటున్న విచిత్ర సోదరుల హస్తం ఉన్నప్పటికీ అధికార యంత్రాంగాన్ని కూడా వారి రాజకీయ పలుకుబడితో తప్పుదోవ పట్టించే అంత క్రిమినల్ ఆలోచనలు వారికి ఉన్నట్లుగా బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఒక ఆదివాసీ కుటుంబానికి చెందిన భూమి కబ్జా చేసేందుకు పెద్ద మాస్టర్ స్కెచ్ వేసిన ఘనత ఆ విచిత్ర సోదరులకే చెందినదని బాధిత కుటుంబం ఆరోపిస్తుంది. నకిలీ పత్రాలు సృష్టించి తమ ముఖ్య అనుచరులతో పాటు ఒక గ్యాంగ్ ను భూమిపైకి పంపించి దౌర్జన్యానికి పాల్పడేలా ప్రయత్నించారని ఈ ఘటనలో ఆదివాసీ కుటుంబాన్ని అడ్డు తొలగించే కుట్ర జరిగిందని బాధిత కుటుంబం ఆరోపిస్తున్నారు. గతంలో ఉమ్మడి చాతకొండ గ్రామపంచాయతీకి చెందిన రావు కిరణ్ అనే వ్యక్తి అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించిన అనంతరం తనపై రెక్కీ నిర్వహించారని తన భద్రతకు ముప్పు ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఆ ఘటనపై కూడా పూర్తి స్థాయి విచారణ జరగలేదని స్థానికులు పేర్కొంటున్నారు. అదేవిధంగా దివంగత బోయినపల్లి నాగేశ్వరావు బ్రతికున్న సమయంలో తను ఇంటికి వెళ్లే మార్గంలో బైక్ ను అడ్డగించి గుర్తు తెలియని వ్యక్తులు చెసిన దాడి ఘటనను కూడా పలువురు గుర్తు చేస్తున్నారు. స్థానిక నేత పై కూడా దాడి జరిపిన దాంట్లో సోదరుల పాత్ర ఉన్నదని అలాగే ఒక ఆదివాసీ వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలతో పాటు వెలుగు చూడని అనేక దాడుల ఘటనల వెనక సోదరుల ప్రమేయం ఉన్నాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరో నయీమ్ ని తలపించే వీరి ప్రవర్తన స్థానికకంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న పరిస్థితి ఇక్కడే నెలకొన్నదనే ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తుంది. ఇంతటి దారుణ ఘన కీర్తి కలిగిన సోదరులను అరాచకాలని అడ్డుకట్ట వేసేందుకు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నంలో పాత్రికేయుల భద్రతను ప్రభుత్వం, పోలీసు శాఖ హామీ ఇవ్వాలని జిల్లా జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. బాధిత విలేకరిపై ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే దానికి బాధ్యులు మాజీ వైస్ ఎంపీపీ కుమారులేనని బాధిత విలేకరి ఆరోపిస్తూ పోలీస్ శాఖ అధికారులకు సూచనలు చేస్తున్నారు.

తలారి ఆశమ్మ మృతికి టి ఆర్ ఎస్ నాయకుల సంతాపం

నారాయణపేట ఆగస్టు 4: (స్మైల్న్యూస్)నారాయణపేట జిల్లా దామ ర్‌గిద్ద మండలం ఉద్మల్‌గిద్ద గ్రామానికి చెందిన నారాయ ణపేట జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ తలారి మాతృమూ ర్తి తలారి ఆశమ్మ నిన్న పరమపదించడం అత్యంత బాధాకరమని తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నా రు.ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పల్లెబండ నర్సిములు, భాస్కర్ రెడ్డి, ఉలిగుండం మహేష్ తదితరులు ఉద్మల్‌గిద్ద గ్రామానికి వెళ్లి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం తలారి వెంకటే ష్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదా ర్పునిచ్చారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లను త్వరితగతిన పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట ఆగస్టు 4: (స్మైల్ న్యూస్)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక లబ్ధిదారులకు సూచించారు. దశలవారీగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేస్తే బిల్లులు కూడా త్వరగామంజూరవుతాయని ఆమె తెలిపారు. మంగళ వారం మద్దూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలోని భీంపూర్ గ్రామంలో రూఫ్, స్లాబ్ స్థాయిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లతో పాటు గృహప్రవేశం పూర్త యిన మరో ఇంటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామానికి మంజూరైన ఇండ్ల వివరాలను హౌసింగ్ పీడీ శంకర్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూఫ్ స్థాయిలో ఉన్న ఇంటి లబ్ధిదారురాలు, స్లాబ్ స్థాయిలో ఉన్న ఇంటి లబ్ధిదారురాలితో మాట్లాడి నిర్మాణ పురోగతిని తెలుసు కున్నారు.ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, ఎన్ని లక్షల రూపాయల బిల్లులు అందాయి, మిగిలిన పను లను ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించా లని కలెక్టర్ సూచించారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లను సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన మెనూ, వంటగదిని పరిశీలించారు. పాఠశాలలో మొత్తం 50 మందివిద్యార్థులు ఉండగా, ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నట్లు తెలుసు కున్నారు. వారిలో ఒకరు భీంపూర్ పాఠశాలకు రాకుండా గతంలో విధులు నిర్వహించిన పాఠశాలకే వెళ్తున్నారని తెలుసుకున్న కలెక్టర్, వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి గోవిం దరాజుకు ఫోన్ చేసి సంబంధిత ఉపాధ్యాయు డిని తక్షణమే భీంపూర్ పాఠశాలకు పంపించాలని ఆదేశించారు.అదేవిధంగా, పాఠశాలలో అదనపు గది నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో పాటు భవనం ఫ్లోరింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయిం చాలని డీఈఓకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతి, కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ మహే ష్, హౌసింగ్ ఏఈ, పంచా యతీ కార్యదర్శి తదిత రులు పాల్గొన్నారు.

శివాలయం అభివృద్ధికి లక్షా 75 వేల విరాళం

నారాయణపేట ఆగస్టు 4: (స్మైల్న్యూస్) నారాయణపేట పట్టణం సుభాష్ రోడ్ లోని పురాతన బారంభవి శివాలయం అభివృద్ధికి గాను భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరపళ్ళపిల్లికండ్ల.రామకృష్ణ తమ తల్లిదండ్రులు పిల్లికండ్ల. జయశ్రీ .వెంకట్ రాములు వారి గురువు నక్క.కిష్టప్ప చేతుల మీదుగా మంగళవారం రూ. లక్షా75. 022 లను ఆలయ కమిటీ సభ్యులు కందికొం డ.రమేష్ .బాల్ రెడ్డి కె.వెంకటేష్.బి.ఆనంద్.కె.తిమన్న.విరేశ్.కె.రాము లకు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు.నక్క.సత్యనారాయణ. మన్నే.శ్యామ్ ప్రసాద్.నగేష్.కె .ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

దామర్‌గిద్ద మండల సమస్యలను పరిష్కరిం చాలి
కలెక్టర్ కు టి ఆర్ ఎస్ వినతి

నారాయణపేట ఆగస్టు 4: (స్మైల్న్యూస్) దామరిగిద్ద మండలం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బం దులు తీర్చాలని టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావి నోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రియాంక కు విన్నవించారు.నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం దామర్‌గిద్ద మండల కేంద్రంలోని మండ ల కార్యాలయాలను తనిఖీ చేసిన సందర్భంగా తెలంగా ణ రక్షణ సేన పార్టీ నారా యణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ కలెక్టర్‌ను కలిసి మండలంలో నెలకొ న్న పలు ప్రధాన ప్రజా సమ స్యలను ఆమె దృష్టికి తీసు కెళ్లారు.ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడు తూ, ప్రస్తుతం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సింగారం సమీపంలో కొన సాగుతున్న ఎస్సీ గురుకుల పాఠశాలను దామర్‌గిద్ద మండల కేంద్రానికి తరలిం చాలని కోరారు. అలాగే కాందేన్పల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఎస్సీ గురుకుల హాస్టల్‌తో పాటు పాఠశాల భవనాన్ని నిర్మిం చాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా దామర్‌గిద్ద మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయ భవనాలు శిథి లావస్థకు చేరుకుని, పరిపా లన నిర్వహణకు అనువు గా లేకపోవడంతో నూతన భవనాలను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.దామర్‌గిద్ద తండా లోని ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థ కు చేరుకుని, పైకప్పు పెచ్చు లు ఊడిపడుతున్నాయని, విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిందని తండా సర్పంచ్ శరణ్య నాయక్ కలిసి కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంబడే తండాను స్వయం గా సందర్శించి పరిస్థితు లను పరిశీలించి, నూతన పాఠశాల భవనం మంజూ రుకు అవసరమైన ప్రతిపా దనలు ప్రభుత్వానికి పంపి స్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగా ణ రక్షణ సేన జిల్లా కార్యద ర్శి పల్లెబండ నర్సిములు, పార్టీ నాయకులు ఉలిగుం డం మహేష్, మాజీ ఎంపీటీ సీ శేఖర్, లోకుర్తి మాజీ సర్పంచ్ సుదర్శన్, పెద్దెంప ల్లి మాజీ సర్పంచ్ వీరేష్, తండా పంచాయతీ కార్య దర్శి తదితరులు పాల్గొ న్నారు.

భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరాకు
సీతారామ జలాలు అందించాలి

ధరల పెరుగుదల, కార్మిక చట్టాలపై దాడిని ప్రతిఘటిద్దాం
పెండింగులో ఉన్న పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి
బద్లావ్ జరూరీ హై' నినాదంతో దేశవ్యాపిత నిరసనలు
ఆగష్టు 6 నుంచి 'ప్రజాచైతన్య యాత్రలు'
మీడియా సమావేశంసీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా

కొత్తగూడెం ఆగస్ట్ 4(స్మైల్ న్యూస్): : సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కొల్పిన నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని తాటిపల్లి రిసిడెన్సీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7,80,000 ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం కేవలం 2,40,000 ఎకరాలకే నీరు అందే పరిస్థితి ఉందన్నారు. సుమారు 100 కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు తవ్వి స్థానిక ప్రజలను నిర్వాసితులను చేసినప్పటికీ పూర్తి స్థాయిలో జిల్లా రైతాంగానికి సాగునీరు అందించకపోవడం దుర్మార్గమైదన్నారు. ఆయకట్టు పరిధిని పెంచి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లోని చెరువులను నింపి సాగునీరు అందించాలని కోరారు. నిత్యావసరాలు, పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలన్నారు. కేంద్రం మార్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని స్పష్టం చేశారు. మతోన్మాద శక్తుల నుంచి దేశ ఐక్యతను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలో మిగిలిన 73,000 ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్

సమీపంలో కొత్త ప్లాంటును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలానికి ఆనుకుని ఉన్న 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని, విద్యా, వైద్య రంగాలను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై సీపీఐ ఆధ్వర్యంలో ?దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు "ప్రజా చైతన్య యాత్రలు" అందులో భాగంగా జాతీయ, జిల్లా స్థాయి సమస్యలపై భద్రాద్రి జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలను, గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడుతున్నామని తెలిపారు. ? సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో లక్షలాది మందితో దేశంలో మార్పు కోసం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. యాత్రలకు అన్నివర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు. విలేకర్ల సమేషంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, చంద్రగిరి శ్రీనివాసరావు, వి పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ళ వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

రోజు వారి కూలీల కొరకు అడ్డా స్థలం కేటాయించాలి..

బి కే ఎస్

నారాయణపేట ఆగస్టు 4: (స్కైన్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేటకు ఉపాధి కొరకు వచ్చే వ్యవ సాయ రైతు కూలీలు.మేస్త్రి కూలీలు వివిధ రకాల రోజు వారి కూలీలు,కార్మికులు ప్రతిరోజు నారాయణపేటకు ఉపాధి కొరకు వస్తుంటారు కానీ వారికి సరైన అడ్డా స్థలం లేక ఏ ప్రాంతంలో ఏ వార్డులో ఉపాధి కొరకు పనికి వెతుకుతు ఇబ్బందు లకు గురి అవుతున్నారని బి కే ఎస్ నాయకులు తెలిపారు వారందరి కొరకు పట్టణంలో అడ్డా స్థలం ప్రభుత్వం చూయించి నట్లయితే అందరి అవస రాల కొరకు అనుకూలంగా ఉంటుందన్నారు.రైతులు అక్కడ ఉపాధి కూలీలను మాట్లాడి తమ యొక్క పొలాలకు గాని వ్యాపారా లకు, మేస్త్రి పనికి గాని వివిధ ఫంక్షన్లలో ఉపాధి పనికొరకు ఒక అడ్డ అవస రం ఉన్నది అన్నారు.ఇది రైతులకు ప్రజలకు చాలా ఉపయోగపడుతుందనీ ఒకే స్థలం లో పని కొరకు వస్తే ఇక్కడ పని ఉపాధి కూలీలు దొరుకుతారని అక్కడనే వెతుకుతార న్నారు. పని అవసరం ఉన్నోళ్లు వెంటనే కూలి మాట్లాడుకుని తమ పనికి వెళ్ళిపోతరని, ఉపాధి కూలీల కొరకు ప్రభుత్వం కూడా సహకరించినట్లు అవుతుందనిఅన్నారు.ఈ మేరకు మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డికి వినతి పత్రం సమర్పిం చారు.ఈవిషయాన్ని మున్సిపాలిటీ చైర్మన్ దృష్టిలో తీసుకొని వస్తు న్నామనీ అందరూ ఈ అడ్డా స్థలం కేటాయించే విషయంలో సహకరించాల నీ కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షుడు క్యాతంపల్లి శరణమయ్య ప్ప జిల్లా సహకార దర్శి ప్రభు మిస్కిన్. నగర అధ్య క్షుడు ఆకులవెంకటప్ప పేరపళ్ళ మాజీ సర్పంచ్ శంకర్. మేస్త్రి సంఘం నాయకుడు బుర్ర బసప్ప. ఆనాసారం బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు లబ్ధి సమకూరేల చర్యలు చేపట్టండి

కొండేలమారుతి

మంథని ఆగస్టు 4 (స్కై న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఏర్పటులో కీలక పాత్ర పోషించి అహర్నిశలు శ్రమించిన ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు చేరేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో చైర్మన్, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులను వర్దిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతీ కోరారు. వర్దిల్లు తెలంగాణ ఉద్యమ సంస్థ ద్వి దశాబ్ది సన్నాహక సమావేశం మంగళవారం మంథనిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 లో ఆవిర్భావమైన ఈ ఉద్యమ సంస్థ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి, ఐటి శాఖా మంత్రులతో పాటు కే కే నేతృత్వం లోని కమేటీ సభ్యుల తో ప్రాతినిధ్యం చేయనున్నామన్నారు. ఇరవై వసంతాల ఉత్సవాన్ని పురస్కరించుకొని మంథని నియోజకవర్గం లో పోరుబాట పట్టిన ఉద్యమ కారులను స్వాగతిస్తున్నమన్నారు. ఉద్యమకారుల ఐక్య వేదికగా మంథని చౌరస్తా లో పోస్టర్ల ఆవిష్కరణ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫోటో ఎగ్జబిషన్, బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర పోరాట శ్రేణులకు సత్వరమే ప్రయోజనాలు కలిపించేలా ముందుకేగుతామని, నేటి నుంచి శుక్రవారం వరకు నిర్వహించే ఉద్యమకారుల సంక్షేమ బావుటా లో మంథని నియోజకవర్గ స్థాయి ఉద్యమ కారులు పాల్గోని సంఘీభావం తెలుపాలని వర్దిల్లు తెలంగాణ ఉద్యమ సంస్థ వ్యవస్థాపక అధ్నక్షులు కొండేల మారుతి కోరారు.

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పార్టీలకు అతీతంగా సమిష్టకుషి

ఉట్కూరు ఆగస్టు 4(స్కై న్యూస్) నారం పేట జిల్లా ఉట్కూరు మండల్ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా చూసుకొని ప్రజల సహకారంతో సమిష్టిగా పనిచేస్తానని అవసలోనిపల్లి సర్పంచ్ ఎల్లమ్మ తిమ్మయ్య. అన్నారు. నారాయణపేట జిల్లా ఉప సర్పంచ్ గౌరవ అధ్యక్షుడుగా ఎన్నికైన ఎల్కోటి చెన్నప్ప ఎన్నిక సందర్భంగా గ్రామ వార్డు సభ్యులు. అభిలపక్ష నాయకులు. ప్రజా ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పరిశుద్ధం తాగునీటి సదుపాయం విద్య సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజల భాగస్వామ్యంతో కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల సూచనలు సలహాలు అందిస్తూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మదురిక. వార్డు సభ్యులు. జిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డబ్ల్యూఎస్ వెంకటేష్ సేవలు మరువలేనివి

ఉట్కూర్ ఆగస్టు 4 (స్కై న్యూస్) నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో పదేళ్లపాటు ఉట్కూరు మండలంలో ఆర్డబ్ల్యూఎస్ గ్రామీణ నీటి సరఫరా విధులు నిర్వహించిన వెంకటేష్ సేవలు మరువలేనివని అధికారులు ప్రజాప్రతినిధులు కొనియాడారు. మంగళవారం నారాయణపేట జిల్లా ఉట్కూరు ఎంపీడీవో కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న వెంకటేష్ కు అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం చేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పావని. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సి సూర్యప్రకాశ్ రెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఎల్కోటి నారాయణరెడ్డి. మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి. మల్లెపల్లి సర్పంచులు కథలప్ప. ఉట్కూర్ సర్పంచ్ ఎం రేణుక భరత్. ఓబులాపూర్ సత్యనారాయణ రెడ్డి. నరసింహులు. జాఫర్. తదితరులు మాట్లాడుతూ వెంకటేష్ తన సేవా కార్యాలయంలో గ్రామాలకు తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు విశేషంగా కృషి చేశారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెంటనే పరిష్కరించే వారిని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో సమతవంతంగా పనిచేస్తూ అధికారులతో ప్రజాప్రతినిధులతో సమానత్వంతో వ్యవహరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ బాలాజీ. పి ఆర్ ఏ ఈ. అజయ్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శులు. మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నేటి...సమాజంలో జర్నలిస్టు...పాత్ర

ఒక వార్త ప్రభుత్వాన్ని కదిలించగలదు.ఒక కథనం సమాజాన్ని చైతన్యం తీసుకురాగలదు. ఒక జర్నలిస్టు అనుకుంటే అవినీతిని బట్టబయలు చేయగలదు. ఒక సంపాదకీయం సమాజాన్ని ఆలోచన చేయించగలదు. కలాన్ని ఆయుధంగా సత్యాన్ని సిద్ధాంతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు కొనసాగడమే నిజమైన జర్నలిజం. నేడు ప్రపంచం సాంకేతికాన్ని అరచేతిలోకి తీసుకొచ్చింది. సమాచారం క్షణాల్లో ప్రపంచానికి వ్యాపిస్తోంది. ఇలాంటి కాలంలో వార్తలు రాయడం కంటే నిజానిజాలను గుర్తించడం ధ్రువీకరించడం ప్రజలకు పాత్రికేయం పైన నమ్మకం కలిగించడం సవాలుగా మారింది.

సమాజంలో జర్నలిస్టు పాత్ర ఎంతో బాధ్యతాయుతమైనది. ఎంతో కీలకమైంది అని ప్రస్తుతం జర్నలిజంలోకి నూతనంగా వచ్చేవాళ్ళు తెలుసుకోవాలి...ముఖ్యంగా పాతవాళ్లు ఈ సంగతిని పూర్తిగా విస్మరించి ఏదో ఉన్నాంలే...ఏదో రాస్తున్నాం లే... మనకెందుకు తలనొప్పి అనుకుంటున్నారు..."కలం కత్తి కంటే గొప్పది" అనే నానుడికి నిజమైన అర్థం జర్నలిజం ద్వారా తెలుస్తుంది. ప్రజలకు నిజాలను తెలియజేయడం, అధికారులను ప్రశ్నించడం, సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం జర్నలిస్టు ప్రధాన బాధ్యత.

పజలకు నిజాలను తెలియజేయాలి

సమస్యలను వెలికి తీయాలి

ఎలాంటి వారినైనా ప్రశ్నించగలగాలి

ఒత్తిళ్లకు లొంగక...బెదిరింపులకు భయపడక... వృత్తి నిబద్ధత కలిగి ఉండాలి.

నాలుగో స్తంభం విలువ కాపాడాలి

అందుకే జర్నలిస్టును ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పరిగణిస్తారు.నేటి సమాజంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో...సమాచారం క్షణాల్లో ప్రపంచమంతా వ్యాపిస్తోంది.ఈ పరిస్థితుల్లో నిజమైన వార్తను ప్రజలకు వేగంగా, నిష్పాక్షికంగా అందించడం జర్నలిస్టుకు పెద్ద సవాలుగా మారిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.పెద్దలు చెప్పినట్లు 100 మంది దోషులకు శిక్ష పడ్డ పరవాలేదు.ఒక్క నిర్దోషికి అన్యాయం జరగ కూడదు అన్న మాటను గుర్తుపెట్టుకోవాలి. ఎప్పుడైనా ఎవరికైనా అన్యాయం జరుగుతుంది ,జరగబోతుంది ఇక నాకు న్యాయం చేసేది ఎవరు ? అని అనుకున్న తరుణంలో వారికి తప్పనిసరిగా జర్నలిస్టు అనేవాడు గుర్తుకు రావాలి. ప్రజలకు ధైర్యం ఇవ్వగలిగే స్థాయిలో జర్నలిస్టులు ఉండాలి

తప్పుడు సమాచారం అరికట్టగలగాలి

సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, పుకార్లు, తప్పుడు సమాచారాన్ని అరికట్టడంలో బాధ్యతాయుతమైన జర్నలిజం కీలక పాత్ర పోషిస్తోంది. పోషించాలి కూడా ప్రజలకు జర్నలిజంపై విశ్వాసం కలిగించాలి.ఏది నిజం!ఏది అబద్దం!!అన్న సంగతి స్పష్టంగా తెలిసేలా బాధ్యతగల జర్నలిజం వ్యవహరించాలి.

కాపి టు పేస్టు కాదు

జర్నలిస్టు కేవలం వార్తలు రాసేవాడు మాత్రమే కాదు. ప్రస్తుత సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని వార్తలను తీసుకొని కాఫీ టు పేస్ట్ చేసి పంపించడం జర్నలిజం కాదు. సమస్య ఎక్కడుంటే జర్నలిస్టు అక్కడ ఉండాలి.ప్రజల సమస్యలను పాలకుల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారధి.ఆయా ప్రాంతాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి సమస్యలను, ఇంకా సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి సామాజికంగా నష్టం చేసే వారికి సింహస్వప్నంలా నిలిచి వాటి పరిష్కారానికి మార్గం సుగమం చేయాల్సిన బాధ్యత చిత్తశుద్ధి గల జర్నలిజనిది.

కార్యక్రమాల కవరేజ్ మాత్రమే జర్నలిజం కాదు

రోజువారి కార్యక్రమాల కవరేజీ మాత్రమే జర్నలిజం కాదు.తమ సమీప దూర వ్యవస్థలో ప్రజలు పడుతున్న అవస్థలు, సమస్యలు,జరుగుతున్న అవినీతి, అక్రమాలు, సామాజిక అన్యాయాలపై నిర్భయంగా ప్రశ్నిస్తూ నూటికి నూరు శాతం అవిశ్రాంత కృషి సల్పుతూ అక్షర సమరం చేయగలిగే సత్తా పెంపొందించుకోవాలి. నిత్యం ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలి. ప్రతి దినం నూతన విషయాలను తెలుసుకునే దిశగా అంతర్జాతీయ,జాతీయ, ప్రాంతీయ,సంగతులను సమాచారాలను విశేషాలను ప్రజలకు అందించే వారదులుగా కొనసాగాలి.

దాడులకు బెదరకూడదు

ప్రస్తుత కాలంలో జర్నలిస్టులపై అక్కడక్కడ దాడులు జరుగుతున్నాయి. అక్రమార్కులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. రాజకీయ బలం అధికార బలం అంగ బలం ఆర్థిక బలం చూసుకొని వారిపైన వారు చేస్తున్న అక్రమ వ్యాపార లావాదేవీల పైన జర్నలిస్టులు కథనాలు రాసినప్పుడు ఇలాంటి బెదిరింపులు చేస్తారు. అయినప్పటికీ నిజమైన జర్నలిస్టు రాజకీయ, ఆర్థిక, సామాజిక ఒత్తిళ్లకు అదరకుండా బెదరకుండా ముందుకు కొనసాగాలి. కాకపోతే మనం రాసిన కథనాల ప్రకారంగా ఖచ్చితంగా సాక్ష్యం ఉండాలి ఎవిడెన్స్ తప్పనిసరి లేని పక్షంలో సమస్యల్లో చిక్కుకోవాల్సి ఉంటుంది తొందరపడి కాంట్రవర్షం వార్తలు రాసి ఇబ్బందులు పడొద్దు అన్ని ఆధారాలు ఉన్నప్పుడే అక్రమాల వెలికితీత కథనాలు రాయాలి.అప్పుడే ప్రజలకు జర్నలిజంపై విశ్వాసం పెరుగుతుంది.

మంచి గుర్తింపు

నిజాయితీ, నిబద్ధత, నిష్పాక్షికతను పాటిస్తూ ప్రజలకు వాస్తవాలను అందించడం ప్రతి జర్నలిస్టు ధర్మం. అలాంటి వారిని సమాజం మంచి జర్నలిస్టుగా గుర్తిస్తుంది.తగిన సమయంలో సత్కరించిన సందర్భం లేకపోలేదు...సంచలనాల కోసం కాకుండా సత్యం కోసం పనిచేసే జర్నలిస్టులే సమాజంలో శాశ్వత గౌరవాన్ని పొందుతారు. ఎక్కువగా పుస్తక పఠనం పత్రికల పట్టణం చేయాలి. జర్నలిజం దృష్టితో సమాజాన్ని అన్ని కోణాల్లో అధ్యయనం చేయగలగాలి

ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి

గత 20 సంవత్సరాల క్రితం నాటి పరిస్థితులు ప్రస్తుత పరిస్థితులు చూస్తే అప్పట్లో మొబైల్ ఫోన్లు అందుబాటులో రాలేదు. కేవలం ప్రజలు తీసుకొచ్చిన వార్తలను విలేకరులు సేకరించిన వార్తలను కంప్యూటర్ల ద్వారా హెడ్ ఆఫీస్ సంబంధించిన (డెస్క్) కు పంపించేది కానీ ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో పెరిగింది. మన చేతుల్లోనే ప్రపంచమంతా కనిపించే స్థాయికి ఎదిగింది. పాత తరం కొత్తతరం జర్నలిస్టులు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి.

స్వీయ పరిశీలన అవసరం

ఏది ఏమైనా మనల్ని మనం ఒక్కోసారి స్వీయ పరిశీలన చేసుకొని సమాజంలో జరుగుతున్న అక్రమాలను అన్యాయాలను ఆసరాగా చేసుకొని బెదిరింపులకు పాల్పడి మనల్ని మనం చులకన చేసుకోకూడదు. హృదయపూర్వకంగా ఇష్ట పూర్తిగా మన వృత్తి చిత్తశుద్ధిని బట్టి ఎవరైనా సంతోషంగా సహకారం అందిస్తే కాదనడానికి లేదు

వాస్తవాలను విస్మరించకూడదు

డిజిటల్ మీడియా విస్తరించడంతో జర్నలిజం మరింత ప్రభావవంతమైంది. అయితే వేగం కోసం వాస్తవాలను విస్మరించకుండా, ప్రతి వార్తను ధృవీకరించి ప్రజలకు అందించడం అత్యంత అవసరం. ప్రజల విశ్వాసమే జర్నలిస్టుకు అతిపెద్ద సంపద

హక్కుల సాధన...కుటుంబ సంక్షేమం

జర్నలిస్టులుగా మన బాధ్యత సమాజాన్ని సరిచేసే వారిమి మాత్రమే అనుకోవద్దు అంతకంటే ప్రాముఖ్యంగా మన కుటుంబ సంక్షేమం ఎంతో ప్రాముఖ్యం అదేవిధంగా మన ఆరోగ్య విషయాలను విస్మరించకూడదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మనకు రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు జర్నలిస్టుల హక్కుల సాధన ఉద్యమాలలో తప్పనిసరిగా పాల్గొని మనకంటూ ఒక ప్రత్యేక ముద్రను జర్నలిజంలో వేసుకునే వారిగా ఉండాలి. జర్నలిజంలోకి కొత్తగా వచ్చిన వారికి ఆదర్శ ప్రాయమైన మార్గదర్శకాలు వేసేవారిగా ఉండాలి. అంతే గాని సొంత లాభం స్వార్థం నేనే బతకాలి నేనే ఉండాలి నేనే జర్నలిస్టును అన్న నియంత పోకడలను చేసేవారు జర్నలిస్టు అని చెప్పుకోకూడదు.వసూలు రాజా అని చెప్పుకోవాలి... జర్నలిజంపై మరో కథనంతో మరిన్ని విషయాలతో త్వరలో కలుద్దాం.

కందుకూరి యాదగిరి.

సీనియర్ పాత్రికేయులు

దామరగిద్ద తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట ఆగస్టు 4: (స్కైన్యూస్)నారాయణపేట జిల్లా దామ రగిద్ద తహశీల్దార్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో తహశీల్దా ర్, డిప్యూటీ తహశీల్దార్ ఇద్దరూ లేకపోవడంతో వారు ఎక్కడికి వెళ్లారని సీనియర్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు. వారు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లినట్లు సీనియ ర్ అసిస్టెంట్ వివరించారు.అనంతరం రిజిస్ట్రేషన్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా యి, మంగళవారం ఎన్ని రిజిస్ట్రేషన్లు నమోదయ్యా యనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.కార్యాలయ ఆవరణలో ఓ మూలన ఫైళ్లను మూటకట్టి ఉంచడం పై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫైళ్లను ప్రత్యేక గది లో భద్రంగా భద్రపరచకుం డా ఇలా నిర్లక్ష్యంగా ఎందు కు ఉంచారని సీనియర్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు.తదనంతరం పక్కనే ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశా రు. మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ప్రస్తుతం చేపడుతున్న

ఉపాధి హామీ పనులు ఏమి టి, ఫామ్ పాండ్ల నిర్మాణా లు ఎంతవరకు పూర్తయ్యా యనే వివరాలను ఎంపీడీ వో సాయిలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వా త దామరగిద్ద తండాలో శిథిలావస్థకు చేరిన ప్రభు త్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని, ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న పాఠశాలను సందర్శించా రు. పాఠశాలలో విద్యార్థు లు, ఉపాధ్యాయుల సంఖ్య పై ఆరా తీశారు.ఈ సంద ర్భంగా తండాకు నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని సర్పంచ్ శరణ్ నాయక్ కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, విద్యా ర్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున తండా విద్యార్థు లను దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపే అవకాశాన్ని పరిశీలించాల ని సూచించారు.అయితే మండల కేంద్రంలోని పాఠశా లకు వెళ్లేందుకు తండా విద్యార్థులు ఆసక్తి చూప రని, తద్వారా గైర్హాజరు అయ్యే అవకాశముందని సర్పంచ్ వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, తండాకు రెండు ప్రైవేట్ పాఠశాల బస్సులు వస్తు న్నాయని, వాటిలో విద్యా ర్థులు వెళ్తున్నప్పుడు ప్రభు త్వ పాఠశాలకు ఎందుకు వెళ్లలేరని ప్రశ్నించారు.ఎలాగైనా తండాకు నూతన ప్రభుత్వ పాఠశాల భవనా న్ని మంజూరు చేయాలని సర్పంచ్ శరణ్ నాయక్ మరోసారి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుంది...

ఎస్పీ వినీత్

నారాయణపేట ఆగస్టు 4:(స్కైన్యూస్) విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి పదోన్నతి పొంది న పోలీసు సిబ్బంది ప్రజల కు మరింత అంకితభా వంతో సేవలు అందించా లని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు.జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభా గంలో పదోన్నతి పొందిన ఎస్. రామచంద్రయ్య, ఎం. దశరథం హెడ్ కానిస్టేబుళ్లు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లకు స్వయంగా పట్టీలు (ర్యాంక్ బ్యాడ్జీలు) అలంకరించి అభినందనలు తెలిపారు. పదోన్నతి అనేది ఉద్యోగ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని, అది కేవలం హోదా పెరగడమే కాకుండా మరింత బాధ్యత ను,

కర్తవ్యనిష్ఠను కూడా పెంచుతుందని పేర్కొన్నా రు.ప్రజల విశ్వాసాన్ని నిల బెట్టే విధంగా నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా పోలీసు ఆర్ ఐ విజయ్ భాస్కర్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు అభినంద నలు తెలియజేశారు.

ఘనంగా హైకోర్టు అడ్వకేట్ మందడి సరోజిరెడ్డి జన్మదిన వేడుక

దేవరకద్ర ఆగస్టు 4 (స్కై న్యూస్); దేవరకద్ర మండల కేంద్రంలోని అన్నసాగర్ గ్రామంలో అడ్వకేట్ మందాడి సరోజిరెడ్డి స్వగృహంలో మంగళవారం అభిమానులు ఏర్పాటుచేసిన భారీ కాన్వాయ్ తో ర్యాలీగా స్వగృహం కి చేరుకొని అభిమానులు ఏర్పాటు చేసిన

అందరి మధ్య కేక్ కట్ చేసి అభిమానులు శాలువాలు పూల గుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

పేపర్ లీకేజీలు ఆగిపోవాలంటే..!



భారతదేశంలో ప్రతి సంవత్సరం కోట్లాది మంది విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ భవిష్యత్తును నిర్ణయించే పోటీ, ప్రవేశ, నియామక పరీక్షలకు హాజరవుతుంటారు. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్బీ, ఐబీపీఎస్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, పోలీస్ నియామకాలు, ఉపాధ్యాయ అర్హత వంటి పరీక్షలు వంటి వ్యవస్థలు దేశంలో అవకాశాల గేట్‌వేలుగా నిలుస్తాయి. గత రెండు దశాబ్దాలుగా ఒక ప్రమాదకరమైన ధోరణి పెరుగుతున్నది. ప్రశ్నాపత్రాల లీకేజీలు, మాస్ కాపీయింగ్, డిజిటల్ మోసాలు, ఇన్‌సైడర్ నెట్‌వర్క్‌లు, పరీక్షల మాఫియా ధోరణి ఎక్కువవుతున్నది. నీట్-2024 వివాదం ఈ సమస్యను జాతీయ చర్చకు తీసుకొచ్చినప్పటికీ, ఇది ఒక్క ఘటన కాదు. 2019 నుంచి కనీసం 65 ప్రధాన పరీక్షల లీకేజీలు లేదా తీవ్రమైన అక్రమాల కారణంగా ప్రభావితమయ్యాయని మీడియా విశ్లేషణలు సూచిస్తున్నాయి. 2004 నుంచి ప్రధాన పరీక్షల లీకేజీల టైమ్‌లైన్: 2005లో ఏఐపీఎంటీ (మెడికల్ ప్రవేశ పరీక్ష) దేశవ్యాప్తంగా వైద్య ప్రవేశ పరీక్షల్లో అక్రమాలు బయటపడ్డాయి. 2015లో ఏఐపీఎంటీ లీక్ అయింది. సుప్రీంకోర్టు జోక్యంతో పరీక్ష రద్దయి, మళ్లీ నిర్వహించాల్సి వచ్చింది.

2017లో ఎస్ఎస్సీ సీజీఎల్ వివాదం చెలరేగింది. పరీక్షా కేంద్రాల కంప్యూటర్ల ద్వారా ప్రశ్నలు బయటకు వెళ్లినట్లు ఆరోపణలు వచ్చాయి. దేశవ్యాప్తంగా అభ్యర్థులు నిరసనలు చేపట్టారు. 2017లో నీట్ భద్రతా లోపాలు తలెత్తాయి. 2018లో సీబీఎస్ఈ 10, 12 తరగతుల పేపర్ లీక్ అయ్యాయి. ఎకనామిక్స్, గణిత పరీక్షలు వివాదాస్పదమయ్యాయి. వీటి వల్ల లక్షలాది మంది విద్యార్థులు ప్రభావితమయ్యారు. 2021 యూపీటెట్ లీక్ కావడంతో పరీక్షను రద్దు చేశారు. 2021లో ఆర్ఈఈటీ లీక్ (రాజస్థాన్) అయింది. 2022లో రాజస్థాన్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష లీక్ అయింది. 2024లో యూజీసీ-ఎన్ఈటీ రద్దు చేశారు. 2024లో నీట్ యూజీ వివాదం చెలరేగింది. దేశవ్యాప్తంగా 20 లక్షలకు పైగా విద్యార్థులను ప్రభావితం చేసిన ఘటనగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం విచారణను సీబీఐకి అప్పగించింది.

మానవ జోక్యం ఎక్కువగా ఉండటం. ప్రశ్నాపత్రం తయారీ నుంచి ముద్రణ, రవాణా, నిల్వ, పంపిణీ వరకు అనేక దశల్లో మనుషుల ప్రమేయం ఉంటుంది. ప్రింటింగ్ ప్రెస్‌లో భద్రత లోపాలు, డిజిటల్ సైబర్‌లో భద్రత బలహీనతలు, పరీక్షా కేంద్రాల వద్ద అవినీతి, కోచింగ్ మాఫియా, రాజకీయఅధికార రక్షణ, బలహీనమైన ఆడిట్ వ్యవస్థ. ఇలా సుమారు 12 రకాలుగా లీకేజీలు జరుగుతున్నాయని రాధాకృష్ణన్ కమిటీ నివేదికను సమర్పించింది. పరీక్షల లీకేజీల మానవ మూల్యం.. దేశవ్యాప్తంగా పరీక్షల రద్దు, వాయిదాలు, లీకేజీల కారణంగా మానసిక ఒత్తిడి పెరిగిందని అనేక నివేదికలు సూచిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు, తీవ్ర మానసిక కుంగుబాటు, కుటుంబాల ఆర్థిక నష్టం నమోదయ్యాయి. అయితే 'లీకేజీల వల్ల నేరుగా మరణించిన వారి కచ్చిత సంఖ్య' గురించి అధికారిక జాతీయ డాటాబేస్ లేదు. కాబట్టి ఏ సంఖ్యనూ కచ్చితంగా చెప్పడం సాధ్యం కాదు. ఇటీవల నీట్ యూజీ వివాదం నేపథ్యంలో పలువురు విద్యార్థుల మరణాలు, ఆత్మహత్యలు జాతీయస్థాయిలో చర్చకు వచ్చాయి.

ప్రపంచంలో అతిపెద్ద పరీక్షలు నిర్వహించిన దేశాలు, వాటికి హాజరైన అభ్యర్థుల వివరాలు: గావ్కావో (చైనా), సుమారు 1.31.4 కోట్ల మంది విద్యార్థులు హాజరయ్యారు. నీట్ యూజీ (భారత్), 20 లక్షలకుపైగా హాజరయ్యారు. యూసీఎస్సీ సీఎస్ఈ (భారత్), 1012 లక్షల మంది రాశారు. ఎస్ఎస్సీ సీజీఎల్ (భారత్), లక్షల సంఖ్యలో పరీక్షకు హాజరయ్యారు. ఎస్ఏటీ (అమెరికా), 1520 లక్షల మంది రాశారు. జేఈఈ మెయిన్ (భారత్), 10 లక్షలకుపైగా పరీక్ష రాశారు.

ప్రపంచ దేశాలు ఏమి చేస్తున్నాయి? చైనా (గావ్కావో)లో బయోమెట్రిక్ ధృవీకరణ, ఏఐ ఆధారిత పర్యవేక్షణ, ఆర్ఎఫ్ జ్యామర్లు, డ్రోన్ నిఘా వినియోగిస్తున్నాయి. దక్షిణ కొరియాలో పరీక్ష సమయంలో విమానాల మార్గాల్లో మార్పులు చేస్తున్నారు. సింగపూర్‌లో ఎండ్-టు-ఎన్‌క్రిప్టెడ్ ప్రశ్నాపత్రాలు రూపొందిస్తున్నారు. అమెరికాలో క్వశ్చన్ పూల్ ర్యాండమైజేషన్, అడాప్టివ్ టెస్టింగ్ నిర్వహిస్తున్నారు. బ్లాక్‌చెయిన్ క్వశ్చన్ పేపర్ సిస్టమ్ కింద ప్రతి ప్రశ్నాపత్రం డిజిటల్ హ్యాష్‌తో భద్రపరచాలి. లాస్ట్ మినిట్ పేపర్ జనరేషన్: పరీక్షకు 3060 నిమిషాల ముందు మాత్రమే ప్రశ్నాపత్రం రూపొందాలి. జీరో ప్రింటింగ్ మాడల్, కేంద్రాల్లో సురక్షిత ప్రింటింగ్ చేయాలి. ఏఐ సర్వైలెన్స్ ఉండాలి. అసాధారణ కార్యకలాపాలను ఏఐ గుర్తించాలి. బయోమెట్రిక్ం ఫేస్ రికగ్నిషన్ చేయాలి.

జియో-ఫెన్స్‌డ్ ఎగ్జామ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. క్వాంటమ్ ఎన్‌క్రిప్షన్ ఉండాలి. మల్టీ సెట్ డైనమిక్ పేపర్స్. ప్రతి అభ్యర్థికీ భిన్నమైన ప్రశ్న క్రమం ఉండాలి. ఇండిపెండెంట్ నేషనల్ ఎగ్జామ్ ఇంటిగ్రిటీ అథారిటీ ఏర్పాటు చేయాలి. రియల్ టైమ్-పబ్లిక్ ఆడిట్ డ్యాష్‌బోర్డు ఉండాలి. ప్రశ్నాపత్రం ముందుగా ఎవరికీ తెలియకూడదు. ముద్రణ అవసరం లేకుండా ఉండాలి. ఏఐ ద్వారా పర్యవేక్షణ ఉండాలి. ప్రతి ప్రశ్నకూ డిజిటల్ ట్రాకింగ్ ఉండాలి. సెంటర్ స్థాయిలో అక్రమాలకు అవకాశం ఉండకూడదు. పరీక్ష అనంతరం ఆటోమేటెడ్ ఫోరెన్సిక్ ఆడిట్ జరగాలి. భారతదేశంలో పరీక్షల సంక్షోభం కేవలం లీకేజీల సమస్య కాదు. ఇది విద్యార్థుల విశ్వాసం, ప్రతిభ, సమాన అవకాశాలపై దాడి. ఒక ప్రశ్నాపత్రం లీక్ అవడం అంటే కేవలం కొన్ని ప్రశ్నలు బయటకు రావడం కాదు; లక్షలాది మంది యువత శ్రమ, కుటుంబాల ఆశలు, దేశ భవిష్యత్తు దెబ్బతినడం.

నేతన్నల ఇన్ స్టా బాట

న్యూఢిల్లీ : దేశ రాజకీయాల్లో ఇప్పుడు గాలి మారింది. ఒకప్పుడు ప్రెస్ మీట్లు, కరపత్రాలతో సాగిన రాజకీయం.. ఆ తర్వాత ఫేస్‌బుక్ కథనాలు, ఎక్స్ వార్లకు మారింది. కానీ ఇప్పుడు ఆ పాత వేదికలన్నీ బొమ్మల కాలం నాటి ముచ్చట్లుగా మారిపోయాయి. పొలిటికల్ లీడర్లంతా ఇప్పుడు హుటాహుటిన ఇన్‌స్టాగ్రామ్ బాట పడుతున్నారు. కారణం ఒక్కటే.. ఓటర్లలో నిశ్శబ్దంగా పెద్ద శక్తులుగా మారుతున్న జెన్ జీ ఎక్స్‌ను సమాచారం తెలుసుకోవడానికి వాడుకుంటున్నారు. ఫేస్‌బుక్‌కు అసలు గుడ్ బై చెప్పేశారు. వారు రోజంతా పడికాపులు కాసేది కేవలం ఇన్‌స్టా రీల్స్, షార్ట్స్ లోనే. అందుకే ఇప్పుడు రాజకీయం నడవాలంటే కుడిచేతి బొటనవేలితో స్వైప్ చేసే రీల్స్ పవర్ కావాల్సిందేనని నేతలు డిసైడ్ అయ్యారు.విషయం ఎంత తీవ్రంగా ఉందంటే.. ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా జెన్ జీ భాషలోనే సంభాషించడానికి ఇన్‌స్టా వేదికగా ఫ్రంట్-కెమెరా సెల్ఫీ వీడియోలు , రీల్స్ పోస్ట్ చేయడం మొదలుపెట్టారు. 10.5 కోట్లకు పైగా ఫాలోవర్లతో డిజిటల్ స్పేస్‌లో ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రధాని నుంచి మొదలుకొని, స్థానిక వార్డు మెంబర్ దాకా అందరూ ఇన్‌స్టా అల్గారిథమ్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ట్విట్టర్ అనేది కేవలం ప్రెస్ రిలీజ్ పోస్ట్ చేసుకునే ఆఫీస్ బోర్డుగా మారిపోగా.. ప్రచారాన్ని, వ్యక్తిత్వాన్ని వైరల్ చేసుకోవడానికి ఇన్‌స్టాగ్రామ్ ఒకే ఒక్క అస్త్రంగా మారింది. యువతను ఆకట్టుకోవాలంటే వారి మైండ్ సెట్‌కు తగ్గట్టుగా కంటెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో పొలిటికల్ వార్ రూమ్‌లు కూడా ఇప్పుడు పిఆర్ ఏజెన్సీలతో రీల్స్ ప్రాజెక్టులు డిజైన్ చేయిస్తున్నాయి.దశాబ్దాలుగా పొడుగాటి పంచెలు, మైకులు పట్టుకుని ఐదు పేజీల మైక్ ఉపన్యాసాలు దంచేసే పాతతరం రాజకీయ నేతలకు.. ఈ 15 సెకన్ల రీల్స్ లాజిక్ అర్థం కాక చమటలు పడుతున్నాయి. జెన్ జీని మెప్పించడం కోసం కెమెరా ముందుకొచ్చి నిలబడటం, కుర్రాళ్లతో కలిసి ట్రెండింగ్ ఆడియోలకు హావభావాలు ఇవ్వడం, నేరుగా ఫోన్ వంక చూస్తూ హేయ్ గైస్ " అని పలకరించడం.. పాపం మన పొలిటీషియన్లకు పెద్ద అగ్నిపరీక్షలా మారింది. సెల్ఫీ యాంగిల్ సరిగ్గా కుదరక, మాట్లాడే స్టైల్ మోతాదు మించడంతో అనేక మంది నేతల ప్రయోగాలు మీమర్స్ కి కడుపుబ్బ నవ్వించే డైలీ కంటెంట్‌గా మారిపోతున్నాయి.

మరోవైపు ఇన్‌స్టాగ్రామ్ అల్గారిథమ్ చాలా విచిత్రమైనది. అక్కడ గంభీరమైన రాజకీయ ప్రసంగాలు చెల్లవు. జెన్ జీకి నచ్చే సరదా స్లాంగ్ , పాప్ కల్చర్ ట్రెండ్స్, కట్-షార్ట్ ఎడిటింగ్ లేకపోతే ఆ రీల్‌ను క్షణాల్లో పైకి నెట్టేస్తారు. దీంతో పొలిటికల్ పార్టీల సోషల్ మీడియా వింగ్స్.. తమ లీడర్లను ఇన్‌ఫ్లుయెన్సర్లు గా మార్చేందుకు తంటాలు పడుతున్నాయి. ఏ నాయకుడు ఏ బ్రాండ్ టీషర్ట్ వేసుకున్నారు, ఏ కాఫీ షాప్‌లో కూర్చున్నారు, యువతతో కలిసి ఎలాంటి ఫన్నీ కౌంటర్లు వేశారనే కట్-షాట్స్ కోసం ఏకంగా కెమెరా టీమ్‌లను వెంటబెట్టుకుని తిరుగుతున్నారు. నాన్-స్టాప్ పొలిటికల్ పోరాటాల కంటే రీల్స్‌కు వచ్చే లైకులు, కామెంట్లు, షేర్లే ఇప్పుడు నాయకుల పవర్‌ను కొలిచే కొలమానంగా మారాయి.ఓటు బ్యాంకు కోసం లీడర్లు పడే తిప్పలు ఇప్పుడు కేవలం వీధుల్లో పాదయాత్రలకే పరిమితం కాలేదు.. ఇన్‌స్టా స్క్రీన్ల పైకి చేరాయి. జెన్ జీ ఓటర్లను ఆకట్టుకోవడానికి అలవాటు లేని పనులు చేస్తూ, కుర్రాళ్ల ట్రెండ్స్‌ను అనుకరిస్తూ రాజకీయ నాయకులు పడుతున్న ఆర్గానిక్ అవస్థలు సామాజిక మాధ్యమాల్లో రక్తికట్టిస్తున్నాయి. ఎంత కష్టమొచ్చినా సరే.. ట్రెండింగ్ లో లేకపోతే రాజకీయంలో ఉనికికే ప్రమాదమని గుర్తించిన నేతలు, అలవాటు లేని ఈ ఇన్‌స్టా దారిలో కిందామీదా పడుతూ పయనించక తప్పడం లేదు!

రేవంత్ బాటలో డీకే...

ఎన్నికల సమయంలో వేసే రాజకీయ ఎత్తుగడలు, విమర్శలు వేరని.. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలన విషయానికి వచ్చేసరికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడమే నిజమైన రాజధర్మమని కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ నిరూపించారు. శనివారం మైసూరులోని రామకృష్ణ విద్యాలయ ప్రాంగణంలో ప్రతిష్టాత్మక వివేకనంద స్మారక యూత్ సెంటర్ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీతో వేదిక పంచుకున్న డికేఎస్, సభాముఖంగా ప్రధానిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా వైరల్ అయ్యాయి."మా ప్రధాని మోదీ ఈ చారిత్రాత్మక వేడుకకు రావడం చాలా గర్వకారణం" అని కొనియాడారు. "రాష్ట్ర అభివృద్ధి విషయంలో మొత్తం కర్ణాటక మీతో నిలబడుతుంది. మనం అంతా కలిసి పనిచేద్దాం. కర్ణాటక అభివృద్ధి చెందితేనే దేశం కూడా వృద్ధి చెందుతుంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో కర్ణాటకకు విశాల హృదయంతో సహాయం అందించి, ఆదుకోవాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, తనకు మాట్లాడేందుకు కేవలం ఐదు నిమిషాల సమయం మాత్రమే ఉందని, ప్రధాని మోదీ దేశ ప్రజలకు ఇచ్చే సందేశం చాలా కీలకమైనదని, కాబట్టి తన సమయాన్ని వృథా చేయబోనంటూ ఆయన వేదికపై గౌరవప్రదంగా ప్రసంగాన్ని ముగించడం, ఆ తర్వాత ప్రధాని మోదీ ? డికేఎస్ ఒకరి చేయి ఒకరు పట్టుకుని ఆప్యాయంగా నడుచుకుంటూ వెళ్లడం మీడియాలో హైలైట్ అయ్యింది.రాజకీయాల్లో సైద్ధాంతిక విభేదాలు, విమర్శలు సహజమే అయినప్పటికీ, అధికారంలోకి వచ్చాక కేంద్రంతో వైరం పెట్టుకుంటే నిధుల కేటాయింపులు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతిని చివరికి రాష్ట్రానికే తీవ్ర నష్టం జరుగుతుందనే పచ్చి నిజాన్ని డి.కె. శివకుమార్ గుర్తించారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, కేంద్రంతో సత్సంబంధాలు నెరపుతూ రాష్ట్ర ప్రయోజనాలను నెరవేర్చుకోవడమే ఉత్తమ మార్గమని ఆయన భావించారు. రాజకీయ వేదికలపై ప్రత్యర్థులుగా పోరాడినా, పాలనా వ్యవస్థలోకి రాజకీయాలను తీసుకురాకూడదనే ఒక స్పష్టమైన దృక్పథాన్ని ఈ పరిణామం ద్వారా ఆయన చాటిచెప్పారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి

: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్, ఆగస్టు 4(స్మైన్యూస్):ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత కోచింగ్ అవకాశాలను విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ కాలనీలో ఉన్న ఎస్‌సి స్టడీ సర్కిల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న భోజన, బోధన, మరియు శిక్షణ నిర్వహణను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్‌లో డిజిటల్ బోర్డు, స్టడీ చేర్స్, కంప్యూటర్స్ అవసరమని విద్యార్థులు కోరారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి కొద్దిసేపు తరగతి గదిలో కూర్చొని బోధన విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్.ఎస్.సి, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, గ్రూప్స్, తదితర ఉద్యోగ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ వ్యవధి , విద్యార్థుల హాజరు తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 93 మంది విద్యార్థులకు 5 నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. తనిఖీలో భాగంగా స్టడీ సర్కిల్‌కు సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని, క్రమశిక్షణతో చదివితే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం ఎచ్ ఒ

మహబూబ్ నగర్, ఆగస్టు 4(స్మైన్యూస్)జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు అడ్డాకుల, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను ఆకస్మిక తనిఖీ చేశారు.అడ్డాకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో నిర్వహిస్తున్న "ఆశ డే"సమావేశములో మాట్లాడుతూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమములను సమీక్షించడం జరిగింది.ప్రతి ఆశ, ఆరోగ్య సిబ్బంది వ్యాధుల నివారణ కార్యక్రమములను సంబంధిత శాఖల సిబ్బందితో సమన్వయముతో పనిచేసి ప్రజల ఆరోగ్యమును కాపాడాలని కోరారు. అదేవిధంగా తల్లి పాల వారోత్సవములనుద్దేశించి మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు అమృతంలాంటివి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడం,జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని తెలిపారు. తల్లిపాలలో యాంటీబాడీస్ ఉంటాయి, ఇవి బిడ్డను ఇన్ఫెక్షన్లు మరియు వ్యాధుల నుండి కాపాడుతాయి.సులభంగా జీర్ణమవుతాయి: ఇవి చిన్నారి సున్నితమైన కడుపుకు తేలికగా జీర్ణమై,ప్రేగుల లోని బ్యాక్టీరియాను మెరుగుపరుస్తాయని అన్నారు.తల్లిపాలు తాగే పిల్లల్లో తెలివితేటలు మరియు మెదడు ఆరోగ్యంగా ఉంటుందని, భవిష్యత్తులో స్థూలకాయం మరియు అస్తమా వచ్చే ప్రమాదం చాలావరకు తగ్గుతుందని అన్నారు.తల్లికి కలిగే ప్రయోజనాలు: పాలివ్వడం ద్వారా శరీరంలోని అదనపు కేలరీలు ఖర్చై ప్రెగ్నెన్సీ బరువు తగ్గుతారు. ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలై ప్రసవ అనంతర రక్తస్రావం తగ్గుతుందని తెలిపారు.రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ మరియు మధుమేహం (షుగర్) వచ్చే రిస్క్ తగ్గుతుందని తెలిపారు. తర్వాత జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును తనిఖీ చేశారు.

నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డి.జానకి, ఐపీఎస్...

మహబూబ్‌నగర్ ఆగస్టు 4(స్మైన్యూస్):జిల్లా లోని నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్, మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్‌లు, కేసు రికార్డులు, స్టేషన్ నిర్వహ, సీసీటీఎన్ఎస్ నమోదు వివరాలు, పెండింగ్ కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ, పెండింగ్ కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, రాత్రి గస్తీని మరింత పటిష్ఠంగా నిర్వహించడం, గ్రామస్థాయి సమాచార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమం నందు సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు నానో ఎరువులు, పీఎస్‌బి పంపిణీ ..అవగాహన

నారాయణపేట ఆగస్టు 4: (స్మైన్యూస్) నారాయణపేట మండ లంసింగారంలో మంగళ వారం రైతులకు ఎరువుల పంపిణీ అవగాహన క్షేత్ర స్థాయిలో వినియోగంపై ప్రదర్శన నిర్వహించారు. సింగారం గ్రామ రైతులకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపీ, ఫాస్ఫరస్ సొల్యూబిలైజింగ్ బయోఫెర్టిలైజర్)లను పంపిణీ చేశారు. నారాయ ణపేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ రైతులకు వీటిని అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నానో ఎరువులను శాస్త్రీ య పద్ధతిలో వినియోగిం చడం ద్వారా పోషకాల వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలి పారు. అలాగే, నేలలో మొక్కలకు అందుబాటులో లేని భాస్వరాన్ని అందుబా టులోకి తీసుకురావడంలో పి ఎస్ బి బయోఫెర్టిలైజర్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుం దని, రైతులు దీన్ని సమర్థ వంతంగా వినియోగిం చాలని సూచించారు.అనంతరం రైతుల పొలం లో వరి నారు వేర్లను నానో డీఏపీ ద్రావణంలో ముంచే పద్ధతిపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. నారు నాటే ముందు నానో డీఏపీ విని యోగించే విధానాన్ని రైతు లకు వివరించారు. అదేవి ధంగా వరి పంటలో పి ఎస్ బి వినియోగంపై క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించి, దాని ఉపయోగాలు, వినియోగ విధానాన్ని వివరించారు.రైతులు శాస్త్రీయ ఎరువుల వినియోగ పద్ధతులను పాటిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, ఎరువుల వినియోగ సామ ర్థ్యాన్ని పెంచుకోవాలని డా. సత్యనారాయణ సూచిం చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, నారాయణపేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ, ఎ ఈ ఓ రమేష్ ,సింగారం గ్రామ రైతులు పాల్గొన్నారు.

బిజినెస్

యాపిల్ యాప్ స్టోర్ ఇండియా హెడ్‌పై కేసు

హైదరాబాద్: ట్రేడింగ్ స్కామ్‌లో రూ. 12.7 లక్షలు కోల్పోయిన ఓ రిటైర్డ్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసులో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు యాపిల్ యాప్ స్టోర్స్ ఇండియా హెడ్‌ను నిందితుడిగా చేర్చారు. సోమాజీగూడకు చెందిన బాధితుడు ఇన్‌స్టాగామ్ ద్వారా జే--బారా మొబైల్ ట్రేడింగ్ యాప్ ప్రకటనకు ఆకర్షితుడై యాప్ ప్రతినిధిగా చెప్పుకున్న సోనల్ జగన్నాథ్ నాయక్‌ను ఫోన్లో సంప్రదించాడు. యాప్ స్టోర్‌కు సంబంధించిన ఓ లింకును వాట్సాప్ ద్వారా పంపిన నాయక్.. ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఇన్‌స్టాల్ చేసుకోవాలని బాధితుడికి సూచించాడు. అలాగే జూలియస్ బేర్ దలాల్ వ్యూ పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూపులోనూ బాధితుడిని చేర్చాడు. దాని అడ్మిన్‌గా ఉన్న కునాల్ సుమయ అనే మహిళ బాధితుడికి పెట్టుబడులపై సలహాలు ఇచ్చింది. దీంతో బాధితుడు దశలవారీగా మొత్తం రూ. 12.7 లక్షలు పెట్టుబడి పెట్టగా యాప్‌లో ఆయన పెట్టుబడి విలువ రూ. 25.42 లక్షలకు పెరిగినట్లు చూపింది. కానీ పెట్టుబడి లక్ష్యాన్ని చేరుకోలేదంటూ ఆ ట్రేడింగ్ ఖాతాను నిందితులు బ్లాక్ చేశారు. ఆ తర్వాత కునాల్ సుమయ సహాయకురాలినని చెప్పుకున్న సోనాల్ జగన్నాథ్ నాయక్ అనే వ్యక్తి.. తాము డిమాండ్ చేసిన మొత్తం చెల్లించాలని డిమాండ్ చేయడంతో తాను మోసపోయినట్లు బాధితుడు గుర్తించాడు. వెంటనే సిటీ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఇందులో యాపిల్ ప్లే స్టోర్ పైనా ఆరోపణలు చేశారు. సదరు ట్రేడింగ్ యాప్ అందులో ఉన్నందునే తాను నమ్మానని పేర్కొన్నాడు. దీంతో యాపిల్ స్టోర్ హెడ్‌ను సైతం పోలీసులు నిందితుడిగా చేర్చారు. మరోవైపు రూ. 29.,25 లక్షలు కోల్పోయి ఖైరతాబాద్‌కు చెందిన ఓ సేల్స్‌మన్ ఇచ్చిన ఫిర్యాదుతో నమోదైన మరో కేసులోనూ జగన్నాథ్ నాయక్, కునాల్ నిందితులుగా ఉన్నారు.

జులైలో రికార్డు స్థాయిలో యూపీఐ లావాదేవీలు

ఇంటర్నెట్ డెస్క్: యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలు సరికొత్త రికార్డు సృష్టించాయి ఈ ఏడాది జులైలో రూ.29.88 లక్షల కోట్లు విలువ చేసే 23.66 బిలియన్ లావాదేవీలు జరిగాయి. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే లావాదేవీల సంఖ్య 22 శాతం పెరగగా, విలువ పరంగా 19 శాతం పెరిగాయి. జులైలో రోజుకు సగటున రూ.96,383 కోట్లు విలువ చేసే 76.3 కోట్ల లావాదేవీలు జరిగాయి. పెద్ద నగరాలు దాటి చిన్న పట్టణాలకు, గ్రామీణ ప్రాంతాలకు యూపీఐ సేవలు విస్తరించడమే ఇందుకు కారణంగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక కొనుగోళ్లు, బిల్లుల చెల్లింపులు, రీఛార్జ్‌ల కోసం ప్రతిరోజూ నగదుకు బదులుగా డిజిటల్ లావాదేవీలనే ఎక్కువగా వినియోగిస్తున్నారు.

జూలైలో రూ.2 లక్షల కోట్లు దాటిన జీఎస్టీ కలెక్షన్లు..

15.4 శాతం పెరుగుదల

జూలై నెలకు సంబంధించిన గూడ్స్ అండ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ) వసూళ్ల వివరాలు వెల్లడించింది కేంద్రం. జూలైలో రూ.2.11 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు కేంద్రం ప్రకటించింది. ఇందులో సెంట్రల్ జీఎస్టీ (సీజీఎస్టీ) వసూళ్లు రూ.39,835 కోట్లు, స్టేట్ జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) వసూళ్లు రూ.47,881 కోట్లుకాగా ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) వసూళ్లు రూ.1.23 లక్షలుగా ఉన్నాయి. ఏడాది ప్రాతిపదికన చూస్తే గతేడాది ఇదే నెలకు సంబంధించి జీఎస్టీ వసూళ్లలో 15.4 శాతం పెరుగుదల ఉంది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు కావడం ఇది రెండోసారి. చివరగా గత ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.2.43 లక్షల కోట్లు వచ్చాయి. ఈ వివరాల్ని కేంద్ర ఆర్థిక శాఖ శనివారం, ఆగష్టు 1న విడుదల చేసింది. జూలై నెలకు సంబంధించి రీఫండ్‌లు కూడా 13.1 శాతం పెరిగి, రూ.29,968 కోట్లకు చేరాయి. విదేశీ దిగుమతుల ద్వారా జీఎస్టీ రెవెన్యూ 28.8 శాతం పెరిగింది. వరుసగా జీఎస్టీ వసూళ్లు పెరుగుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సంకేతం అని నిపుణులు అంటున్నారు. జీఎస్టీ వసూళ్లలో హరియాణా అత్యధిక వృద్ధి సాధించింది. అదే సమయంలో గుజరాత్ రెండో స్థానంలో, తెలంగాణ కూడా భారీ వృద్ధి (19 శాతం) నమోదు చేసింది. మరోవైపు ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై ఆర్బీఐ అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్ అమలు చేయనున్నట్లు చెప్పింది. దీనిప్రకారం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (కమర్షియల్ బ్యాంక్స్-ఇంటరెస్ట్ రేట్ ఆన్ డిపాజిట్స్) సెకండ్ అమెండ్‌మెంట్

డైరెక్షన్స్, 2026 ప్రకారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏదైనా ఒక రోజున కస్టమర్లు డిపాజిట్ చేసే మొత్తాలకు, ఒక అమౌంట్‌కు అన్ని బ్రాంచులలో ఒకే వడ్డీ రేటు చెల్లించాలని ఆదేశించింది. బల్క్ డిపాజిట్లతోపాటు అన్ని రకాల డిపాజిట్లపై వేర్వేరు బ్రాంచుల్లో అయినా సరే ఒక అమౌంట్‌కు, ఒకే రకమైన వడ్డీ చెల్లించాలని, ఈ విషయంలో వివక్ష ఉండకూడదని కూడా ఆర్బీఐ ఆదేశించింది.

జియో రీఛార్జ్: రూ.198 ప్లాన్.. రోజుకి 2జీబీ డేటా!

ప్రముఖ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో తన యూజర్ల కోసం అందిస్తున్న సరసమైన రీఛార్జ్ ప్లాన్లలో రూ.198 కూడా ఒకటి. ఈ ప్లాన్ ద్వారా లభించే డేటా ఎంత, వ్యాలిడిటీ, ఇతర ప్రయోజనాల గురించి మరిన్ని వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. రూ.198 రీఛార్జ్ ప్లాన్ ద్వారా రోజుకు 2జీబీ డేటా లభిస్తుంది. అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎమ్ఎస్‌లు పొందవచ్చు. అయితే వ్యాలిడిటీ మాత్రం 14 రోజులు మాత్రమే. కాగా జియోటీవీ, జియోసినిమా, జియోక్లౌడ్ వంటి ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌లు లభిస్తాయి. తక్కువ ధరలో రీఛార్జ్ కావాలనుకునే వారికి ఈ ప్లాన్ మంచి ఎంపిక అవుతుంది.

రూ.55కే 1000పైగా ఛానళ్లు!

జియో తన ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం కేవలం రూ.55కే ఒక ప్రత్యేక టీవీ వోచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్ ద్వారా తక్కువ ధరలోనే ప్రీమియం లైవ్ టీవీ ఛానళ్లను చూడవచ్చు. రూ.55 ప్లాన్ వ్యాలిడిటీ 30 రోజులు. అయితే దీని ద్వారా 10ఎంబీ డేటా మాత్రమే లభిస్తుంది. డేటా పరంగా పెద్దగా ఉపయోగం

లేకపోయినప్పటికీ.. టీవీ ఛానల్స్ చూడటానికి పనికొస్తుంది. జియోటీవీ యాప్‌లో 1,000కుపైగా లైవ్ టీవీ ఛానళ్లను వీక్షించవచ్చు. ఇందులో జియోస్టార్, సోనీ ఎంటర్‌టైన్‌మెంట్, సన్ టీవీ నెట్‌వర్క్, వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ, ఈటీవీ వంటి ప్రముఖ నెట్‌వర్క్‌లకు చెందిన ఛానల్స్ అందుబాటులో ఉంటాయి. తక్కువ ఖర్చుతో మొబైల్‌లో లైవ్ టీవీ చూడాలనుకునే జియో వినియోగదారులకు ఈ రూ.55 ప్లాన్ మంచి ఎంపిక.

ఆగస్టు 4న శ్రీలంకకు టీమిండియా..

ప్రాక్టీస్ మ్యాచ్ షెడ్యూల్ కుదింపు!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో కీలకమైన పర్యటనకు సిద్ధమవుతోంది టీమిండియా. రెండు టెస్టుల సిరీస్ కోసం భారత జట్టు ఆగస్టు 4వ తేదీన శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. తొలి టెస్టుకు ముందు శుభ్‌మన్ గిల్ సేన నాలుగు రోజులు ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే.. అనుకోని కారణాల వల్ల షెడ్యూల్ మారింది. నాలుగు రోజుల కాస్త మూడు రోజులకు మారింది. ఇందుకు కారణం ఏంటనేది మాత్రం తెలియాల్సి ఉంది. శ్రీలంక పర్యటనకు భారత స్క్వాడ్ ప్రకటన సమయంలోనే నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఉంటుందని బీసీసీఐ తెలిపింది. అయితే.. ఇప్పుడు షెడ్యూల్‌లో మార్పులు చేశామని, ప్రాక్టీస్ మ్యాచ్ మూడు రోజులకే పరిమితం కానుందని సమాచారం. షెడ్యూల్ ఎందుకు మారింది? అనేది మాత్రం తెలియడం లేదు. శుభ్‌మన్ గిల్, కోచ్ గౌతం గంభీర్ బృందం ఆగస్టు 4న శ్రీలంకకు వెళ్లనుంది. మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ అనంతరం తొలి టెస్టుకోసం భారత జట్టు గాలే చేరుకోనుంది. ఆగస్టు 15 వ తేదీన గాలే స్టేడియంలో మొదటి టెస్టు.. ఆపై ఆగస్టు 23న కొలంబోలో రెండో టెస్టులో ఇరుజట్లు తలపడనున్నాయి. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో 5వ స్థానంలో ఉన్న గిల్ సేన.. ఈ రెండు మ్యాచుల్లో గెలిచినా టాప్-2లోకి వచ్చే అవకాశాలు తక్కువే. ఇంగ్లండ్ పర్యటనలో గాయపడిన ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ పరీక్షలో పాసవ్వడం భారత పేస్ బలాన్ని

పెంచనుంది. అయితే.. గాయం నుంచి కోలుకుంటున్న సాయి సుదర్శన్ ఈ టెస్టు సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. భారత టెస్టు స్క్వాడ్ : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవ్‌దత్ పడిక్కల్, సరాన్ష్ జైన్.

పారా షాట్‌పుట్‌లో సోనమ్‌కు స్వర్ణం.. రజతంతో మురిసిన శుభమ్..!

కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేటలో దూసుకెళ్తున్నారు. పారా షాట్‌పుట్‌లో సోనమ్ రానా శుభమ్ జుయల్ లు తొలి రెండు స్థానాల్లో నిలిచి పసిడి, రజత పతకాలు సాధించారు. శనివారం జరిగిన పురుషుల ఎఫ్ 57 ఫైనల్లో సోనమ్ ఇనుపగుండును ఏకంగా 13.40 మీటర్ల దూరం విసిరి స్వర్ణం గెలుపొందాడు. అతడిని అనుసరించిన శుభమ్ 13.28 మీటర్లతో సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నాడు. గ్లాస్గో ఆతిథ్యమిస్తున్న కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల పంట పండిస్తున్నారు. పదోరోజును బాక్సర్లు ప్రీతి పవార్ జాస్మినెలు స్వర్ణం ప్రారంభించగా.. ట్రిపుల్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్ సెల్వ ప్రభు తిరుమరన్ లు రజతం, కాంస్యం సాధించారు. డెకథ్లాన్‌లో దేశానికి మొట్ట మొదటి పతకం అందించాడు

తేజస్విన్ శంకర్ బాక్సర్ జై డిక్సన్ 55 కిలోల విభాగంలో రజతంతో సరిపెట్టుకున్నాడు. వీరి స్ఫూర్తితో పారా అథ్లెట్లు సైతం పతకాలు కొల్లగొట్టారు. హోరాహోరీగా సాగిన పారా షాట్‌పుట్ ఫైనల్లో అదరగొట్టిన సోనమ్ రానా, శుభమ్ జుయల్‌లు స్వర్ణ, రజత పతకాలను ఒడిసిపట్టారు. సోనమ్ 13.40 మీటర్లు, శుభమ్ 13.28 మీటర్ల దూరం ఇనుపగుండును విసిరి ప్రథమ, ద్వితీయా స్థానాల్లో నిలిచారు. వీరి కంటే ముందే.. పారా షాట్‌పుట్ మహిళల విభాగంలో 40 ఏళ్ల షర్మిలా ధన్కర్ దేశానికి మొట్టమొదటి పసిడి అందించిన విషయం తెలిసిందే. కామన్వెల్త్ పారా షాట్‌పుట్‌లో.. 20 ఏళ్లుగా పతకం కోసం నిరీక్షిస్తున్న భారత అథ్లెట్ల కలను సాకారం చేసింది షర్మిల.

స్పోర్ట్స్

ట్రిపుల్ జంపులో డబుల్ బోనాంజా.. డెకాథ్లాన్‌లో తొలి పతకం..!

కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు అదరగొట్టారు. ట్రిపుల్ జంప్ క్వాలిఫయింగ్‌లో మెరిసిన ప్రవీణ్ చిత్రవేల్ సెల్వ ప్రభు తిరుమరన్‌లు ఫైనల్లోనూ సత్తా చాటి పతకాలు సాధించారు. శనివారం జరిగిన ఫైనల్లో ప్రవీణ్ 16.58 మీటర్లు, సెల్వ 16.52 మీటర్ల దూరం దూకి వరసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. డెకథ్లాన్‌లో దేశానికి మొట్ట మొదటి పతకం అందించాడు తేజస్విన్ శంకర్ పోడియం మీద ఈ ముగ్గురూ సగర్వంగా పతకాలు స్వీకరించి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో భారత క్రీడాకారులు పదో రోజు కూడా పతకాల వేట కొనసాగించారు. బాక్సర్లు ప్రీతి పవర్, జాస్మినె లంబోరియాలు స్వర్ణాలు అందించగా.. ట్రిపుల్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్ రజతం, సెల్వ ప్రభు కాంస్యంతో మెరిశారు. ఉత్కంఠగా సాగిన ఫైనల్లో ప్రవీణ్ ప్రవీణ్ 16.58 మీటర్లు, సెల్వ 16.52 మీటర్ల దూరంతో వరసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. మొదట 16.05 మీటర్లు దూకిన ప్రవీణ్.. నాలుగో ప్రయత్నంలో 16.58 మీటర్ల మార్క్ అందుకున్నాడు. సెల్వ సైతం 15.87 మీటర్ల నుంచి.. నాలుగో ప్రయత్నంలో 16.52 మీటర్ల దూరంతో కాంస్యం గెలిచాడు.

7,976 పాయింట్లు

ఇక పది క్రీడల డెకాథ్లాన్ పోటీల్లో తేజస్విన్ శంకర్ దేశానికి మొట్టమొదటి పతకం అందించాడు. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, 400 మీటర్లు, జావెలిన్ త్రో, పోల్ వాల్ట్, 1500 మీటర్ల పరుగులో సత్తా చాటిన తేజస్విన్ 7,976 పాయింట్లు సాధించి, కాంస్యంతో యావత్ దేశం గర్వపడేలా చేశాడు. గాయం బాధించినా సరే దేశం కోసం పతకం గెలవాలనే కసితో పోటీపడిన తేజస్వీపై ప్రశంసలు కురుస్తున్నాయి.

అనుపమ, తరుణ్ భాస్కర్‌ల 'క్రేజీ కళ్యాణం' టీజర్ రిలీజ్!

యువ నటి అనుపమ పరమేశ్వరన్, నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రేజీ కళ్యాణం'. అఖిల్ రాజ్, సీనియర్ నటుడు నరేష్ వీకే తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తుండగా, బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చి సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంటోంది. పెళ్లి వేడుకల నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన సంఘటనలతో, పూర్తిగా నవ్వులు పంచే ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని దర్శకుడు తీర్చిదిద్దినట్లు టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. పెళ్లి అనగానే వచ్చే సందడి, ఆ వెనుక జరిగే సరదా గొడవలు, అనుపమ మరియు తరుణ్ భాస్కర్ ల మధ్య వచ్చే కామిక్ టైమింగ్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. నరేష్ వీకే మరియు అఖిల్ రాజ్ పాత్రలు ఈ కథకు మరింత బలాన్ని చేకూరుస్తున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఈ సినిమాలోని వినోదాత్మక సన్నివేశాలకు తగ్గట్టుగానే ప్రముఖ సంగీత దర్శకుడు సురేశ్ బొబ్బిలి అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అందించారు. టీజర్ లోని ప్రతీ డైలాగ్ మరియు విజువల్స్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ తో పాటు సినిమా రిలీజ్ డేట్ ను కూడా మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.

మహేష్ బర్త్‌డే కౌంట్‌డౌన్ మొదలు..

'వారణాసి' నుంచి స్పెషల్ ట్రీట్ ఉంటుందా, ఫ్యాన్స్‌లో ఉత్కంఠ!

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నెల ఆగస్టు వచ్చేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 9న మహేష్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో సందడి నెలకొంటుంది. ఈసారి కూడా అభిమానులు ఎస్ఎస్ఎంబీ మంత్ పేరుతో సెలబ్రేషన్స్ ప్రారంభించగా, అందరి దృష్టి ఇప్పుడు ఒకే విషయంపై ఉంది.. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా నుంచి ఏదైనా ప్రత్యేక అప్‌డేట్ వస్తుందా అని? దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచింది. అడ్వెంచర్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆసక్తి నెలకొంది. 'ఆర్ఆర్ఆర్' వంటి ప్రపంచవ్యాప్త విజయానంతరం రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. మహేష్ బాబు కూడా ఈ సినిమా కోసం పూర్తిగా కొత్త లుక్, ప్రత్యేకమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో కనిపించనున్నట్లు సమాచారం. చిత్ర బృందం ఇప్పటికే సినిమా షూటింగ్‌లో కీలక భాగాన్ని పూర్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మరికొన్ని భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా లుక్ గోప్యంగా ఉండేలా రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని, అందుకే మహేష్ బాబు ఇటీవల కాలంలో పబ్లిక్ ఈవెంట్లకు కూడా చాలా తక్కువగా హాజరవుతున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన పోస్టర్, టీజర్ లేదా గ్లింప్స్ విడుదల చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా 'వారణాసి' నుంచి ప్రత్యేక అప్‌డేట్ ఉంటుందనే ఆశతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.అయితే ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈసారి కూడా ఫస్ట్ లుక్, పోస్టర్ లేదా చిన్న గ్లింప్స్ విడుదల చేస్తారా? లేక మరికొంత సమయం వేచి చూడాలని చెబుతారా? అనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది.ఈ చిత్రంలో ప్రముఖ నటి ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ వేదికలపై ఆమె ఈ సినిమా గురించి, రాజమౌళి విజన్ గురించి ప్రస్తావిస్తూ ఆసక్తిని పెంచుతున్నారు. దీంతో 'వారణాసి'పై గ్లోబల్ మార్కెట్‌లో కూడా మంచి బజ్ ఏర్పడుతోంది.



'టాక్సిక్' ట్రైలర్ డేట్ ఫిక్స్.. బాక్సాఫీస్ పై యష్ సునామీ!

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్డేట్ అందించారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఒక సరికొత్త పోస్టర్ ను విడుదల చేసి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. గీతూ మోహన్ దాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. రీసెంట్ గా రామాయణ ప్రాజెక్ట్ తో పాటు రావణాసురుడి పాత్రలో యష్ గెటప్ మరియు ప్రెజెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా కంటే ముందే బాక్సాఫీస్ ముందుకు రాబోతున్న 'టాక్సిక్' తో యష్ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన బ్లాక్ అండ్ వైట్ పోస్టర్ సినిమా మూడ్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ పోస్టర్ తో పాటు మేకర్స్ అనౌన్స్ చేసిన వివరాల ప్రకారం, ఈ భారీ బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ట్రైలర్ ను వచ్చే ఆగస్టు 8, 2026 న అత్యంత గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు, నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ మరియు మాస్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక కేజీఎఫ్ లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత కేవీఎన్ ప్రొడక్షన్స్ తో యష్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.

'చైనా పీస్' కాదు ఇకపై 'సీక్రెట్ సోల్జర్'.. రిలీజ్‌కి రెడీ

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో తీసిన యూనిక్ స్పై డ్రామా సినిమా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కింది. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. టీజర్ అంచనాలను మరింత పెంచింది. ఇంతకుముందు 'చైనా పీస్' పేరుతో ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిత్రం.. ఇప్పుడు 'సీక్రెట్ సోల్జర్'గా ప్రేక్షకుల ముందుకు రానుంది. సెన్సార్ బోర్డ్.. యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది సెప్టెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేశారు. కమల్ కామరాజు, తులసి, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు ఇతర పాత్రలు చేశారు.

'కొరియన్ కనకరాజు' ట్రైలర్ అదిరింది..

డ్యూయల్ షేడ్స్, కామెడీతో అంచనాలు పెంచిన వరుణ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న ఇండో-కొరియన్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రితికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు.

ప్రధాని వీడియో తొలగింపునకు జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పాలి

ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక ఫేస్?బుక్? పోస్టు తొలగింపు వ్యవహారంపై కమ్యూనికేషన్స్, ఐటీ పార్లమెంటరీ స్థాయీ కమిటీ తీవ్రంగా స్పందించింది. పది రోజుల్లోగా తమ వైఖరిని లిఖితపూర్వకంగా స్పష్టం చేయాలని పార్లమెంటరీ ప్యానెల్ సోమవారం మెటాను కోరింది. దీనిపై మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా క్షమాపణ చెప్పాలని ప్యానెల్ ఛైర్మన్? నిషికాంత్ దుబే సోమవారం అన్నారు. కాగా, మెటా బాధ్యతను నిర్ధారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ఇతర సభ్యులు డిమాండ్ చేశారు.

సామాజిక, డిజిటల్ వేదికలు– వాటి నియంత్రణ' అనే అంశంపై చర్చించేందుకు బీజేపీ సభ్యుడు దుబే నేతృత్వంలోని కమిటీ ఈ సమావేశం నిర్వహించింది. ఈ పార్లమెంటరీ ప్యానెల్ సమావేశం మూడు గంటలకు పైగా జరిగింది. కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (వీవఙ్) కార్యదర్శి ఎస్. కృష్ణన్, స్నాప్‌చాట్, గూగుల్, ఎక్స్, మెటా (ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్), యూట్యూబ్ వంటి సామాజిక, డిజిటల్ మీడియా వేదికల ప్రతినిధులు కమిటీ ముందు హాజరయ్యారు.

"ప్రధాని వీడియోను ఎందుకు తొలగించారు? ఇందుకు ఎవరు అనుమతి ఇచ్చారు? అభ్యంతరకరమైన ఇతర కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అలాగే ఉంచి ఈ వీడియోపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకున్నారు?" అని మెటా అధికారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో పొరపాటు జరిగిందని మెటా అధికారులు క్షమాపణలు చెప్పారు. అయితే, క్షమాపణలు చెబితే సరిపోదని బాధ్యత వహించాలని ఎంపీలు చెప్పినట్లు తెలుస్తోంది. వీడియోను తాత్కాలికంగా తొలగించడానికి కారణమైన మెటా అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేసినట్లు సమాచారం. తమ ప్లాట్‌ఫారమ్‌లలో ఉన్న వివాదాస్పద, అభ్యంతరకరమైన కంటెంట్‌పై కంపెనీ తీసుకున్న చర్యల వివరాలను కూడా మెటాను సభ్యులు కోరినట్లు తెలుస్తోంది. మెటా భారతదేశం నుంచి భారీ ఆదాయాన్ని సంపాదిస్తున్నప్పటికీ, ఈ దేశ చట్టాలను పాటించడం లేదని ఎత్తి చూపారు. సోషల్ మీడియాలో అసమ్మతికి చోటు ఉండటం తప్పనిసరి అని, ప్రభుత్వ వ్యతిరేక కంటెంట్‌ను దేశద్రోహంగా పరిగణించకూడదని ప్యానెల్‌లోని ప్రతిపక్ష ఎంపీలు అన్నట్లు తెలుస్తోంది.

"ఆ వీడియోను ఐదు గంటల పాటు తొలగించినట్లు వారే (మెటా) అంగీకరించారు. రాత్రి 12:30 నుంచి ఉదయం 5:00 గంటల వరకు అది అందుబాటులో లేకుండా పోయింది. ఇది చాలా తీవ్రమైన విషయం. ఇలా మెటా ఒక వీడియోను తొలగించడం ఇది మొదటిసారి కాదు. 2024లో మార్క్ జుకర్‌బర్గ్ పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని అస్థిరపరచడమే వారి మనస్తత్వం. ప్రధానమంత్రి వీడియోను ఐదు గంటల పాటు తొలగించారు. వారు హోం వ్యవహారాలు, ఐటీ మంత్రిత్వ శాఖల ఆదేశాలను వినరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియోను తొలగించినందుకు మార్క్ జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా క్షమాపణ చెప్పాలి. ఒకవేళ జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పకపోతే, సెక్షన్ 79 కింద వారికి ఉన్న సేఫ్ హార్బర్ రక్షణను వెనక్కి తీసుకోవాలి." అని దుబే అన్నారు. సమాచార సాంకేతిక చట్టంలోని ఈ నిబంధన ప్రకారం, సోషల్ మీడియా నెట్‌వర్క్‌లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ ప్లాట్‌ఫారమ్‌లోని థర్డ్–పార్టీ కంటెంట్‌కు చట్టపరంగా బాధ్యత వహించరు.

ఇంతకీ ఏం జరిగింది?

నీట్?– యూజీ 2026 పరీక్షల అక్రమాలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు దిల్లీలోని జంతర్ మంతర్? వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే జులై 23న ప్రధాని మోదీ మొదటిసారిగా నేరుగా యువతను ఉద్దేశించి ఫేస్?బుక్? వేదికగా మాట్లాడారు. అందులో పరీక్ష పేపర్ లీకేజీలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇందుకోసం మరింత కఠినమైన చట్టపరమైన నిబంధనలను కేంద్ర మంత్రివర్గం ముందుకు తీసుకువస్తామని తెలిపారు. అయితే ఫేస్?బుక్? జులై 28 తెల్లవారుజామున ఈ వీడియో యాక్సెస్?ను కొద్దిసేపు నిలిపివేసింది. ఫలితంగా మోదీ పెట్టిన వీడియో పోస్టు కనిపించకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ చర్యను తీవ్రంగా పరిగణించింది. ప్రధాని మోదీ పోస్టు ఎందుకు తొలగించారో చెప్పాలంటూ, మెటా గ్లోబల్ పబ్లిక్? పాలసీ హెడ్?కు ఐటీ మంత్రిత్వశాఖ సమన్లు జారీ చేసింది. దీంతో దిగి వచ్చిన మెటా కేంద్ర ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది. "ప్రధాని నరేంద్ర మోదీ వీడియోను పొరపాటున తొలగించడం జరిగింది. ప్రస్తుతం దీనిని తిరిగి పునరుద్ధరించాం" అని మెటా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

బీజేపీ కంచుకోట కూలడానికి కారణాలివే

బిహార్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. గత 3 దశాబ్దాలుగా (1995 నుంచి) భారతీయ జనతా పార్టీకి తిరుగులేని కంచుకోటగా ఉన్న పట్నాలోని బాంకీపుర్ అసెంబ్లీ నియోజకవర్గం చేజారిపోయింది. ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ భారీ విజయం సాధించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఖాళీ చేసిన ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాను ఓడించి పీకే తొలిసారిగా బిహార్ శాసనసభలో అడుగుపెడుతున్నారు. వాస్తవానికి బాంకీపుర్ బీజేపీకి సేఫెస్ట్ సీట్‌గా గుర్తింపు పొందింది. నితిన్ నబీన్ తండ్రి కిశోర్ ప్రసాద్ సిన్హా 1995 నుంచి ఈ ప్రాంతంలో పార్టీకి పునాది వేయగా, ఆయన మరణం తర్వాత 2006 నుంచి నితిన్ నబీన్ వరుసగా ఐదుసార్లు గెలిచారు. 2026లో ఆయన రాజ్యసభకు వెళ్లడంతో ఈ ఉపఎన్నిక వచ్చింది. అంతటి బలమైన స్థానంలో బీజేపీ ఓడిపోవడం ఆ పార్టీకి రాష్ట్రంలో రాజకీయంగా పెద్ద దెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రశాంత్ కిశోర్ సంచలన విజయానికి కారణాలివే

పీకే స్వయంగా బరిలోకి దిగడం– 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ 238 సీట్లలో పోటీ చేసినా ఒక్కటి కూడా గెలవలేకపోయింది. అప్పట్లో పీకే పోటీ చేయలేదు. కానీ ఈసారి వేరొకరిని నిలబెట్టకుండా, బీజేపీకి తిరుగులేని బాంకీపుర్ స్థానంలో తానే స్వయంగా బరిలోకి దిగడం ప్రజల్లో పెద్ద చర్చకు దారితీసింది. బీజేపీ నిలబెట్టిన నీరజ్ సిన్హా కంటే పీకే అభ్యర్థిత్వమే బలంగా కనిపించింది. రాజకీయ వ్యూహకర్తగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వ్యక్తిగత ఇమేజ్ ఆయన గెలుపునకు కారణమైంది.

మార్పు కోరుకున్న జనం

ఈ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకున్న భావన స్పష్టంగా కనిపించిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బాంకీపుర్‌ను బీజేపీ కోటగా పేర్కొనడాన్ని పీకే ప్రచారంలో ప్రధాన అంశంగా వాడుకున్నారు. 'కోటను రాజకీయ పార్టీలు కాదు, ప్రజలే నిర్మిస్తారు.' అంటూ ఆయన చేసిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. ఇది బీజేపీ వైఖరిపై ప్రజల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమయ్యేలా చేసింది. ఇదే సమయంలో ఈ ఉప ఎన్నికను ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి పాలనపై ప్రజాభిప్రాయ సేకరణగా ప్రశాంత్ కిశోర్ మలిచారు.

కుల సమీకరణాల్లో మార్పు

బైపోల్‌లో కుల సమీకరణాలు తలకిందులయ్యాయి. సాధారణంగా అగ్రవర్ణ ఓటర్లు బీజేపీకి అండగా ఉంటారు. కీలక కాయస్థ సామాజికవర్గం బీజేపీకి ఓటేసినప్పటికీ, బ్రాహ్మణ (ప్రశాంత్ కిశోర్ బ్రాహ్మణ సామాజికవర్గం), ఇతర అగ్రవర్ణాల ఓట్లు గ్రాఖ వైపు మొగ్గినట్లు తెలుస్తోంది. ఆర్జేడీ సాంప్రదాయ ముస్లిం– యాదవ్ ఓటు బ్యాంకు కూడా ఈసారి ప్రశాంత్ కిశోర్ వైపు మళ్లింది. బీజేపీని ఓడించగల సామర్థ్యం ఆయనకు ఉందని భావించి వ్యూహాత్మకంగా ఓటేశారు. ఇతర వెనుకబడిన వర్గాలు, దళిత ఓటర్లు కూడా మార్పు కోసం ప్రశాంత్ కిశోర్ వైపు నిలిచారు. విద్య, ఉద్యోగాలే ప్రచార ఆయుధం– ఇక్కడ ప్రశాంత్ కిశోర్– కులం, మతం, భావోద్వేగాల కంటే విద్య, నిరుద్యోగం, శాంతి భద్రతలు, అవినీతి నిర్మూలన, స్థానిక సమస్యల చుట్టే దృష్టి సారించారు. బీజేపీ మాత్రం నితిన్ నబీన్ పేరునే ప్రచారంలో ప్రధానంగా ఉపయోగించగా, ప్రశాంత్ కిశోర్ భవిష్యత్ పాలన, అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టారు.

నిశ్శబ్ద ప్రచారం, మహల్లా సమావేశాలు– మిగతా పార్టీల్లా పెద్ద బహిరంగ సభల కంటే పీకే మొహల్లా సమావేశాలు (చిన్న చిన్న వీధుల్లో సమావేశాలు), పాదయాత్రల ద్వారా నేరుగా ప్రజలతో మమేకమయ్యారు. లోకల్ బీజేపీలో ఉన్న అంతర్గత విభేదాల్ని, స్థానికంగా అసంతృప్తిని తన వ్యూహాలతో అనుకూలంగా మార్చుకున్నారు.

నీట్ పేపర్ లీక్, విద్యార్థుల నిరసనలు– దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ ఉదంతాలు, దానికి నిరసనగా జెన్– జీ విద్యార్థుల ఆందోళనలు కూడా ఈ ఎన్నికపై స్పష్టమైన ప్రభావం చూపినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వరకు వెళ్లిన ఈ వ్యవహారంతో ఆగ్రహంతో ఉన్న యువత, విద్యార్థులు బీజేపీకి వ్యతిరేకంగా ఓటేసినట్లు పేర్కొంటున్నారు. నీట్ నిరసనల తర్వాత జరిగిన తొలి ఎన్నిక ఇదే కావడంతో ఈ ప్రభావం పడిందని భావిస్తున్నారు.

ముందస్తు ప్రచారం, బూత్ స్థాయి వ్యూహం– బీజేపీ, ఆర్జేడీ ప్రచారం ప్రారంభించడానికి 2 నెలల ముందుగానే పీకే క్షేత్రస్థాయిలో ప్రచారం మొదలుపెట్టారు. ప్రచారం ఆఖరి రోజుల్లో బీజేపీ 40 మంది స్టార్ క్యాంపెయినర్లను దించినప్పటికీ, అప్పటికే పీకే గ్రాస్ రూట్ లెవెల్‌లో వేసిన పునాదిని కదిలించలేకపోయారు.

జన్ సురాజ్ పార్టీకి తొలి అసెంబ్లీ విజయం

2025 ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవకపోయినా, రాష్ట్ర వ్యాప్తంగా 3.4 శాతం ఓట్లు సాధించింది. కులమతాల పరంగా బలమైన ఓటు బ్యాంక్ లేకుండా పోటీ చేసిన కొత్త పార్టీకి అది చిన్న విజయంగా పరిగణించారు. ప్రభుత్వ ఉద్యోగులు, సాయుధ దళాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కూడా పార్టీకి మంచి మద్దతు లభించినట్లు అప్పుడే సంకేతాలు కనిపించాయి. ఇప్పుడు బాంకీపుర్ ఉపఎన్నికలో తొలి అసెంబ్లీ సీటును గెలుచుకోవడం ద్వారా జన్ సురాజ్ పార్టీ రాజకీయంగా కొత్త దశలోకి అడుగుపెట్టిందని భావిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ– జేడీయూ, ఆర్జేడీ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా జన్ సురాజ్ ఎదుగుతుందా అన్న చర్చ మొదలైంది.

బీజేపీకి హెచ్చరిక– కొత్త శకానికి నాంది

బాంకీపుర్ ఫలితం బీజేపీకి కేవలం ఒక ఉపఎన్నిక ఓటమి మాత్రమే కాదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడి సొంత నియోజకవర్గాన్ని కోల్పోవడం, సామ్రాట్ చౌదరీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ప్రధాన ఎన్నికలో పరాజయం ఎదురుకావడం పార్టీకి కోలుకోలేని దెబ్బగా భావిస్తున్నారు. అగ్రవర్ణ ఓటు బ్యాంక్ శాశ్వతంగా తమకే చెందుతుందనే భావనకు ఈ ఫలితం హెచ్చరికగా నిలిచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వ్యూహకర్తగా కాకుండా ప్రత్యక్ష రాజకీయ నాయకుడిగా ప్రశాంత్ కిశోర్ సాధించిన ఈ విజయం, రాబోయే రోజుల్లో బిహార్‌లో త్రిముఖ పోరుకు లేదా కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని చెబుతున్నారు.

పోల్ స్ట్రాటజిస్ట్ నుంచి ఎమ్మెల్యే వరకు ప్రశాంత్ కిశోర్ ప్రస్థానం

ఇక ఎన్నికల వ్యూహకర్తగా దేశవ్యాప్తంగా ఎన్నో పార్టీల్ని విజయతీరాలకు చేర్చిన ప్రశాంత్ కిశోర్ ఇప్పుడు స్వయంగా ప్రజల తీర్పుతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. తన జన్ సురాజ్ పార్టీకి తొలి విజయాన్ని అందించడమే కాకుండా, తన వ్యక్తిగత రాజకీయ ప్రయాణంలోనూ కీలక మైలురాయిని చేరుకున్నారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ (బెంగాల్), అరవింద్ కేజ్రీవాల్ (దిల్లీ), నితీశ్ కుమార్ (బిహార్), వైఎస్ జగన్మోహన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్), ఉద్ధవ్ ఠాక్రే (మహారాష్ట్ర), ప్రస్తుత తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ వంటి నేతల ఎన్నికల విజయాల్లో కీలక పాత్ర పోషించారు.

ఎన్నికల వ్యూహకర్తగా సాధించిన విజయాలతో పీకేను 2015లో బిహార్ సీఎంగా ఉన్న నితీశ్ కుమార్ తన సలహాదారుగా నియమించుకున్నారు. తర్వాత 2018లో జేడీయూలో చేరిన ఆయన జాతీయ ఉపాధ్యక్షుడి బాధ్యతలు చేపట్టారు. నితీశ్ ఆ సమయంలో తన రాజకీయ వారసుడిగా పీకేను తయారు చేస్తున్నారన్న ప్రచారం కూడా జరిగింది. అయితే పౌరసత్వ సవరణ చట్టంపై (జూూూ) నితీశ్ వైఖరిని బహిరంగంగా విమర్శించిన తర్వాత ఆయన్ను పార్టీ నుంచి తొలగించారు. 2021లో బెంగాల్ ఎన్నికల్లో మమతా బెనర్జీ విజయం కోసం వ్యూహాలు రచించి విజయవంతమయ్యారు. తర్వాత కాంగ్రెస్ పార్టీని పునర్నిర్మించేందుకు పీకే ఒక ప్రణాళికను పార్టీ అధిష్ఠానానికి సమర్పించారు. అయితే ఆ చర్చలు ఫలించలేదు. దీంతో ప్రశాంత్ కిశోర్ తర్వాత పూర్తిగా బిహార్ రాజకీయాలపై దృష్టి సారించి జన్ సురాజ్ పార్టీని స్థాపించారు. తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారు. తనే గెలిచారు. బీజేపీని కోలుకోలేని దెబ్బతీశారు.

ఇక్రిశాట్‌కు క్రిస్పర్ కాస్9 సాంకేతికత!



ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని చిన్న, సన్నకారు రైతుల ఆహార భద్రత, వాతావరణ మార్పులను తట్టుకునే సరికొత్త జన్యు సవరణ వంగడాల రూపకల్పన దిశగా హైదరాబాద్‌లోని అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్) ఒక చరిత్రాత్మక మైలురాయిని సాధించింది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన జన్యు సవరణ (జీన్ ఎడిటింగ్) పరిజ్ఞానమైన 'క్రిస్పర్ కాస్9'ను సుదీర్ఘకాలం పాటు ఉపయోగించుకునేందుకు అమెరికా కంపెనీల నుంచి ఇక్రిశాట్ తాజాగా హక్కులు పొందింది. క్రిస్పర్ కాస్9 సాంకేతికతపై ప్రధాన పేటెంట్లు అమెరికా సంస్థలకు ఉన్నాయి. మన దేశంలో శాస్త్రవేత్తలు పరిశోధనల స్థాయిలో ప్రయోగశాలల్లో దీన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, దాని ఆధారంగా రూపొందించిన జన్యుమార్పిడి విత్తనాలను వాణిజ్యపరంగా రైతుల వద్దకు తీసుకెళ్లటానికి అత్యధిక లైసెన్సింగ్ రుసుం చెల్లించాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో క్రిస్పర్ కాస్9 జన్యుసవరణ సాంకేతికత సొంతదారులైన అమెరికా సంస్థలు కోర్టేవా అగ్రిసైరీన్స్, బ్రాడ్ ఇరీన్‌స్టిట్యూట్‌లు మానవతా దృక్పథంతో ఇక్రిశాట్‌కు ఉచితంగా దీర్ఘకాలిక లైసెన్స్ ఇవ్వటం విశేషం. తద్వారా ఎలాంటి పేటెంట్ వివాదాలు లేకుండా, అతి తక్కువ ఖర్చుతో ఇక్రిశాట్ పరిశోధనలు పూర్తి చేసేందుకు, లైసెన్సింగ్ రుసుము నుంచి మినహాయింపు పొందేందుకు అవకాశం ఏర్పడింది. ఇదో మైలురాయి: ఇక్రిశాట్ డీజీ: ఈ ఒప్పందం ద్వారా అభివృద్ధి చేసే పంటల విత్తనాలపై పేటెంట్ భారం ఉండదు కా బట్టి, ఆసియా, ఆఫ్రికాలోని పేద రైతులకు వాతావరణ మార్పు ల వల్ల సంభవించే అనావృష్టి, తీవ్రమైన కరువు, కొత్త రకం తెగుళ్లను తట్టుకునే కంది, శనగ, వేరుశనగ, జొన్న, సజ్జ, ఇతర చిరుధాన్యాలకు సంబంధించి సరికొత్త జన్యుసవరణ విత్తనాలు అతి తక్కువ ధరలోనే అందుబాటులోకి వస్తాయి. 'ఈ ఒప్పందం ఇక్రిశాట్‌కు, మెట్ట వ్యవసాయంపై ఆధారపడిన లక్షలాది మంది చిన్న రైతులకు, వారి కుటుంబాలకు ఒక పరివర్తనాత్మక మానవతా మైలురాయి' అని ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాంశు పాఠక్ సోమవారం ఒక ప్రకటనలో అభివర్ణించారు. కాగా సాధారణ సాంప్రదాయ పద్ధతిలో వాతావరణ మార్పుల ను తట్టుకునే కొత్త పంట రకాన్ని తయారు చేయటానికి 10--15 ఏళ్లు పడుతుందని, ఈ ఒప్పందం ద్వారా క్రిస్పర్ కాస్9ను నేరుగా వాడటం వల్ల 3--5 సంవత్సరాల్లోనే కొత్త వంగడాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లవచ్చని నిపుణులు చెబుతున్నారు.

19 మందితో కర్ణాటక మంత్రివర్గ విస్తరణ

బెంగళూరు: కర్ణాటకలో ఆశావహులు ఎంతో ఆశతో ఎదురు చూసిన మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు జరిగింది. బెంగళూరు లోక్‌భవన్‌లో సోమవారం సాయంత్రం 19 మంది కొత్త మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. జూన్ 3వ తేదీన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎప్పటికప్పుడు మంత్రివర్గ విస్తరణ పెండింగ్‌లో పడుతూ వచ్చింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ అందడంతో కేబినెట్ విస్తరణకు మార్గం సుగమం అయింది. జూన్ 3న ముఖ్యమంత్రిగా డీకే ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు అదే రోజు మొత్తం 13 మంది నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తాజా విస్తరణతో ముఖ్యమంత్రితో సహా మొత్తం మంత్రివర్గ సభ్యుల సంఖ్య 33కు చేరింది. సిద్ధరామయ్య మంత్రివర్గ సభ్యుల సంఖ్య 34 కావడం గమనార్హం. కాగా సిద్ధరామయ్య మంత్రివర్గంలో ఉన్న దాదాపు 19 మంది డీకే మంత్రివర్గంలో స్థానం సంపాదించుకోవడం గమనార్హం. సీనియారిటీ, పలుకుబడికి జాబితాలో ప్రాధాన్యత లభించినట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్, కేపీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలా తదితరులు పాల్గొన్నారు. తాజా మాజీ సీఎం సిద్ధరామయ్య, బీజేపీ, జేడీఎస్ నేతలు గైర్హాజరయ్యారు.

చివరి క్షణంలోనూ మార్పులు.. చేర్పులు

తాజామంత్రివర్గ విస్తరణ జాబితాలో తొలుత ఒక మహిళ పేరు ఉన్నప్పటికీ.. అటు తర్వాత వేరొకరితో ఆ స్థానాన్ని భర్తీ చేయడం గమనార్హం. దీనితో డీకే మంత్రివర్గంలో మహిళలకు ప్రాతినిధ్యం దక్కని పరిస్థితి నెలకొంది. చివరి మూడు గంటల్లోనే మూడు సార్లు మంత్రులు, స్పీకర్ అభ్యర్థుల జాబితా మారడం గమనార్హం. తొలి జాబితాలో చోటు దక్కించుకున్న ఎమ్మెల్సీ గాయత్రీ శాంతేగౌడను చివరి నిమిషంలో తప్పించి తాజా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బోసురాజుకు అవకాశం ఇచ్చారు. అలాగే తొలి జాబితాలో మహంకాళు వైద్య పేరు ఉంటే, దీనిని తొలగించి తాజా మాజీ మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్‌తో భర్తీ చేశారు. తమకు తాజా విస్తరణలో చోటు లభించకపోవడంతో పలువురు సీనియర్లు, ఆశావహులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. కొందరు ఏకంగా శాసన సభ్యత్వానికే రాజీనామా సమర?పస్తామని బెదిరించే వరకూ పరిస్థితి వెళ్లింది. అయితే అసమ్మతిని సహించబోమని అధిష్టానం స్పష్టం చేసింది.

కొత్తగా మంత్రివర్గంలో చేరిన 19 మంది మంత్రులు..

1. డాక్టర్ అజయ్‌సింగ్, 2. హెచ్‌సీ బాలకృష్ణ, 3. కేఎస్ బసవంతప్ప, 4. బసవ రాజరాయరెడ్డి, 5. ఎన్.చలువరాయస్వామి, 6. లక్ష్మణ సవది, 7. సారెకొప్ప మధు బంగారప్ప, 8. ఎస్ఎస్.మల్లికార్జున్, 9. బి.నాగేంద్ర, 10. నరేంద్ర స్వామి, 11. పుట్టరంగశెట్టి, 12. టి.రఘుమూర్తి, 13. రిజ్వాన్ అర్షద్, 14. రుద్రప్ప లమాణి, 15. సంతోష్ ఎస్.లాడ్, 16. కేఎం శివలింగేగౌడ, 17. శివరాజ్ తంగడగి, 18. విజయానంద కాశప్పనవర్, 19. జమీర్ అహ్మద్‌ఖాన్

సుప్రీంకోర్టులో జడ్జిల సంఖ్య పెంపు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచే కీలక బిల్లుకు లోక్‌సభ సోమవారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న మొత్తం 34 మంది న్యాయమూర్తుల సంఖ్యను 38కు పెంచే ఉద్దేశంతో తీసుకొచ్చిన సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు–2026ను విపక్షాల తీవ్ర నిరసనల మధ్య ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. దీంతో ఈ ఏడాది మే నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించే ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. లోక్‌సభ సమావేశం ప్రారంభమైనప్పటి నుంచే ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137